# నీలగిరి వార్త

మన కోసం మన వార్త

neelagirivartha@gmail.com


తెలుగు దిన పత్రిక

NEELAGIRI VARTHA TELUGU DAILY

తెలంగాణ ఎడిటర్ : గుంటోజీ విష్ణుమూర్తి, 02 బుధవారం సెప్టెంబర్ 2026 సంపుటి : 15 సంచిక :366 పేజీలు 12 వెల : 5/-


## కాంగ్రెస్ అరాచకానికి పాల్పడుతుంది

- అందుకు రాంచందర్ రావు అరెస్ట్ నిదర్శనం
- కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెబుతారు
- బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్



న్యూఢిల్లీ,సెప్టెంబర్1నీలగిరి వార్త

తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాం చందర్ రావును పోలీసులు అరెస్టు చేయ డాన్ని బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ తీవ్రస్థాయిలో తప్పుబట్టారు. ఈ అణచివేత చర్య కాంగ్రెస్ ప్రభుత్వ దివాలాకోరుతనానికి, నియంతృత్వ వైఖరికి అద్దం పడుతోందని మండిపడ్డారు.

## విజయసాయిపై చేయిచేసుకున్న సజ్జల

### మంగళగిరి ప్లీనర సందర్భంగా సజ్జల కొట్టారు

### నెల్లూరు ఎమ్మెల్యే కోటంరెడ్డి సంచలన వ్యాఖ్యలు

నెల్లూరు,సెప్టెంబర్1(నీలగిరి వార్త

మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి అంటే సజ్జలకు గిట్టదని, ఓసారి చేయికూడా చేసుకున్నారని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. వైసీపీ నేత సజ్జల రామకృష్ణారెడ్డి.. విజయసాయిరెడ్డిని కొట్టింది నిజమేనని తెలిపారు. మంగళగిరిలో ప్లీనరీ జరిగేటప్పుడు రెస్ట్ నేతలకు తెలుసునని అన్నారు. విజయసాయికి వైసీపీలో 72 అవమానాలు జరిగాయని చెప్పారు. ఆన మీడియాతో మాట్లాడారు. తనకు ఒక్కడికే తెలిసి మరో ఘోర అవమానం జరిగిందని అన్నారు. విజయసాయి తన సొంతూరైన తాళ్లపూడికి వచ్చినప్పుడు, కాకుపల్లి సెంటర్‌లో వంద వాహనాలతో ఘనంగా స్వాగతం పలికారని వెల్లడించారు. దానిపై విజయసాయిని సజ్జల దారుణంగా దూషించారని చెప్పుకొచ్చారు. ఆ మాటలు చెప్పలేని విధంగా ఉన్నాయని అన్నారు. 'నేను చాలా పెద్ద తప్పు చేశానని సజ్జల అన్నారు. అమరావతి రైతులు వరదలు, భారీ వర్షాల్లో ఇబ్బందులు పడుతుంటే నేను మాట్లాడాను.

## జిడిపి వృద్ధిరేటు గణాంకాల గారడీ

- ధరలు మోత మోగిస్తుంటే..వృద్ధి ఎలా సాధ్యం
- ప్రధాని వ్యాఖ్యలపై మండిపడ్డ జైరామ్ రమేశ్

న్యూఢిల్లీ,సెప్టెంబర్1నీలగిరి వార్త



భారత దేశ జీడీపీ 7.8 శాతం మేర వృద్ధి సాధించిందన్న ప్రధాని మోదీ వ్యాఖ్యలపై రాజ్యసభ ఎంపీ, కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ విమర్శలు గుప్పించారు. అవన్నీ ప్రచారార్భాటమేనని కొట్టిపారేశారు. గణంకాల గారడీతో మోదీ ప్రభుత్వం ప్రజలను భ్రమల్లో ముంచెత్తు తోందని ఎంపీ జైరాం రమేశ్ ఆరోపించారు.

## తదుపరి అమెరికా అధ్యక్షుడు ఎవరు?

- తెరపైకి రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్ పేరు
- ఇప్పుడే అలాంటి చర్చ అవసరం లేదన్న ట్రంప్

వాషింగ్టన్,సెప్టెంబర్1నీలగిరి వార్త




అమెరికా తదుపరి అధ్యక్షుడిగా రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్ పేరు తెరపైకి వస్తున్న వేళ డొనాల్డ్ ట్రంప్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 2028 ప్రెసిడెంట్ ఎలక్షన్స్‌లో పోటీచేసే అవకాశాలపై మాట్లాడిన అగ్ర రాజ్య అధ్యక్షుడు.. ఆ విషయమై ఇప్పుడే చర్చ అక్కర్లేదని సమాధానాన్ని దాటవేశారు.

...మిగతా 2 లో...

## దేశ జీడీపీ 7.8 శాతం మేర వృద్ధి సాధించడం

# గర్వకారణం...


- స్వదేశీ నినాదంతో ముందుకు సాగండి
- బంగారాన్ని అనవసరంగా కొనకండి
- డెస్టినేషన్ పేరుతో విదేశాల్లో పెళ్లిళ్లకు దూరం కండి
- దేశప్రజల సమిష్టి కృషితోనే జిడిపి వృద్ధిరేటు
- ఇన్‌స్టా వేదికగా ప్రధాని మోడీ దేశ ప్రజలకు అభినందనలు



న్యూఢిల్లీ,సెప్టెంబర్1నీలగిరి వార్త

భారత్ సాధించిన వృద్ధి రేటు దేశ సమష్టి శక్తికి నిదర్శనమని భారత ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు. నిరాశావాదులు మాత్రం తమ అసత్యాలను వ్యాప్తి చేస్తూనే ఉన్నారని విమర్శించారు. యుద్ధాలు, సరఫరా వ్యవస్థల్లో అడ్డంకుల కారణంగా ప్రపంచవ్యాప్తంగా గడ్డు పరిస్థితులు నెలకొన్నప్పటికీ భారత్ మెరుగైన వృద్ధి రేటు సాధించిందని చెప్పారు. ఈ ఏడాది ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో భారత దేశ జీడీపీ ఏకంగా 7.8 శాతం మేర వృద్ధి చెందిన విషయం తెలిసిందే.

...మిగతా 2 లో...



## ఏకాంత నిర్బంధాన్ని నిలిపివేయండి

- పాకిస్థాన్ హైకోర్టు కీలక ఆదేశం జారీ
- పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ కు ఊరట

న్యూఢిల్లీ,సెప్టెంబర్1నీలగిరి వార్త

పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్, ఆయన భార్య బుష్రా బీబీలకు ఇస్లామాబాద్ హైకోర్టు నుంచి పెద్ద ఎత్తున ఊరట లభించింది. రావల్పిం డిలోని అడియాలా జైల్లో ఖైదులో ఉన్న వీరిని ఏకాంత నిర్బంధంలో ఉంచరాదని జైలు అధికారులను హైకోర్టు ఆదేశించింది. ఈ మేరకు జస్టిస్ ఖాదిమ్ హుస్సేన్ సోమ్రో నేతృత్వంలోని ధర్మాసనం ఈ తీర్పు వెలువరించింది.

...మిగతా 2 లో...

## హైదరాబాద్‌కు ప్రపంచ స్థాయి యూనివర్సిటీలు..

# ఇక ఇక్కడే గ్లోబల్ విద్య!

- హైదరాబాద్‌లో లండన్, నార్త్ ఈస్టర్న్ యూనివర్సిటీల క్యాంపస్‌లు
- భారత్‌లో తొలిసారిగా హైదరాబాద్‌లోనే వాటి ఏర్పాటు
- గ్లోబల్ నాలెడ్జ్ హబ్‌గా మార్చే దిశగా తెలంగాణ ప్రభుత్వ చర్యలు
- హార్వర్డ్ వర్సిటీ సైతం కోర్సులు అందించేందుకు ఆసక్తి
- సీఎం రేవంత్ రెడ్డి విదేశీ పర్యటన ఫలితంగా కుదిరిన ఒప్పందాలు



హైదరాబాద్ నగరం గ్లోబల్ నాలెడ్జ్ హబ్‌గా ఎదిగే క్రమంలో మరో కీలక మైలురాయిని అధిగమించింది. బ్రిటన్‌కు చెందిన ప్రతిష్టాత్మక 'యూనివర్సిటీ ఆఫ్ లండన్', అమెరికాలోని బోస్టన్‌కు చెందిన 'నార్త్ ఈస్టర్న్ యూనివర్సిటీ' తమ ఆఫ్‌షోర్ క్యాంపస్‌లను హైదరాబాద్‌లో నెలకొల్పనున్నాయి. ఈ రెండు అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలు భారత్‌లో తమ క్యాంపస్‌లను ఏర్పాటు చేయడం ఇదే తొలిసారి కావడం విశేషం. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు.

...మిగతా 2 లో...



## కాంగ్రెస్‌లో చేరేందుకు ఎవరు ప్రయత్నించారు?

- కవిత దొంగచాటుగా కాంగ్రెస్‌లో ప్రవేశించే యత్నం చేయలేదా
- ఎవరి స్వలాభం కోసం ఆమె విమర్శలు చేస్తున్నారో తెలుసు
- కష్టకాలంలో మేము మాత్రమే కెసిఆర్‌ను వెన్నంటి ఉన్నాం
- కవిత వ్యాఖ్యలపై మండిపడ్డ మాజీమంత్రి వేముల

నిజామాబాద్,సెప్టెంబర్1నీలగిరి వార్త:

కాంగ్రెస్‌లో చేరేందుకు పలువురిని కలిసి రాయబేరాలు నడిపిన కవిత తనను విమర్శించడం విడ్డూరంగా ఉందని బాల్కొండ ఎమ్మెల్యే, మాజీ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. కెసిఆర్‌కు నమ్మకబంట్లుగా ఉన్న వారిని విడదీసి పార్టీని బలహీన పర్చా లన్న ఎజెండాతో కవిత పనిచేస్తు న్నారని ఆయన విమర్శించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వంపై, ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యలపై వేముల ప్రశాంత్‌రెడ్డి తీవ్రస్థాయిలో స్పందించారు.

...మిగతా 2 లో...

## ఎంపీ లాడ్స్ నిధుల వినియోగంపై అభాండాలు

# వేయడం సరికాదు:



### తన నియోజకవర్గానికి కేటాయించిన నిధుల్లో 94.1 శాతానికి సంబంధించిన పనులు పురోగతిలో ఉన్నాయన్న సంజయ్

### ఏకపక్ష నివేదికలు ఇవ్వడం సరికాదని వ్యాఖ్య

### క్షేత్రస్థాయిలో పరిశీలించి నివేదికలు ఇవ్వాలని హితవు

ఎంపీ లాడ్స్ నిధుల వినియోగంలో పార్లమెంట్ సభ్యులు తీవ్రంగా వెనుకబడ్డారంటూ 'ఎంపవర్డ్ ఇండియన్' సంస్థ విడుదల చేసిన నివేదిక సత్యదూరమని, వాస్తవాలను పరిగణనలోకి తీసుకోకుండా ఎంపీలపై అభాండాలు వేయడం సరికాదని కేంద్ర మంత్రి బండి సంజయ్ మండిపడ్డారు. ఈ మేరకు తన కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించిన ఎంపీ ల్యాడ్స్ నిధుల ఖర్చు వివరాలను ఆయన గణాంకాలతో సహా మీడియాకు వివరించారు.కేంద్ర ప్రభుత్వం తన నియోజకవర్గానికి రూ. 17.50 కోట్లు కేటాయించగా, అందులో ఏకంగా 94.1 శాతం నిధులకు (రూ. 16.47 కోట్లు) సంబంధించిన పనులు వివిధ దశల్లో పురోగతిలో ఉన్నాయని స్పష్టం చేశారు. కమ్యూనిటీ హాళ్లు, బోర్‌వెల్స్, సీసీ రోడ్ల వంటి లభించిందన్నారు. అంతేకాకుండా, గతంలో 16వ లోక్‌సభ సభ్యుడిగా ఉన్న బి. వినోద్ కుమార్ ఖర్చు చేయకుండా వదిలేసిన రూ. 2.5 కోట్ల నిధులను కూడా తానే ఉపయోగించినట్లు గుర్తుచేశారు.స్థానిక సమస్యల పరిష్కారానికి కేంద్రం ఇచ్చే నిధులు చాలడం లేదని, ఆర్థిక సంవత్సరం ముగియడానికి ఇంకా సమయం ఉన్నప్పటికీ నిధులన్నీ ప్రాసెస్ అయ్యాయని తెలిపారు. ప్రజల విజ్ఞప్తుల కోసం సీఎస్‌ఆర్ నిధులను కూడా సేకరిస్తున్నామని పేర్కొన్న ఆయన, ఇకనైనా వాస్తవాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి నివేదికలు ఇవ్వాలని సదరు సంస్థకు హితవు పలికారు.

## కెసిఆర్‌కు ఎదురుగా వచ్చే దమ్ముందా?

### కెసిఆర్ అంటే అనుక్షణం భయంతో చస్తున్న రేవంత్

### ఆంధ్రాకు నీరు తరలిస్తున్నా అడ్డుకోని అసమర్థ సిఎం

### మీడియా సమావేశంలో మండిపడ్డ జగదీశ్ రెడ్డి

### మిర్యాలగూడ సభ నిర్వహించి తీరుతామని వెల్లడి



సూర్యాపేట,సెప్టెంబర్1నీలగిరి వార్త

రాష్ట్రంలో నీటి సమస్యలు తీవ్రంగా మారుతున్నా ప్రభుత్వ పెద్దలు ప్రజా సమస్యలను పట్టించుకోకుండా అవినీతి సొమ్మును లెక్కించే పనిలో ఉన్నారని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి ఆరోపించారు. సూర్యాపేటలో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో ఆయన కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయితున్నాయని జగదీశ్ రెడ్డి అన్నారు. కేసీఆర్ అంటే అనుక్షణం భయంతోనే రేవంత్ రెడ్డి రోత మాటలు మాట్లాడుతున్నారని విమర్శించారు. కేసీఆర్‌ను ఎక్కువగా గుర్తు చేసుకునే వారిలో రేవంత్ రెడ్డిదే ప్రథమ స్థానమని ఎద్దేవా చేశారు. 'కేసీఆర్‌కు ఎదురుగా వచ్చే దమ్ము నీకుందా?' అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆయన ప్రశ్నించారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత రేవంత్ రెడ్డి సచివాలయానికి ఎన్నిసార్లు వచ్చారో లెక్కలు తీయడానికి సిద్ధమా? అని జగదీశ్ రెడ్డి ప్రశ్నించారు.

# తెలంగాణ రాష్ట్రంలోని నూతన గ్రామపంచాయతీలను రెవెన్యూ గ్రామపంచాయతీలుగా ప్రకటించాలి

**ముఖ్యమంత్రికి వినతి పత్రం అందించిన సర్పంచులు**

**సర్పంచుల ఫోరం డిండి మండల అధ్యక్షుడు చింతలపూడి భాస్కర్ రెడ్డి**

డిండి దేవరకొండ నీలగిరి వార్త

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత నూతన గ్రామపంచాయతీలను అప్పటి ప్రభుత్వం ఏర్పాటు చేసింది. కానీ నేటి వరకు కూడా స్వతంత్ర రెవిన్యూ గ్రామ పంచాయతీగా ప్రకటించి ప్రకటించకపోవడం గ్రామపంచాయతీలనుతెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రతి గ్రామపంచాయతీని స్వతంత్ర రెవెన్యూ గ్రామంగా ప్రకటించి, ఆయా గ్రామాలకు ప్రత్యేక రెవెన్యూ గ్రామ హోదా కల్పించాలని డిండి సర్పంచుల ఫోరం అధ్యక్షుడు చింతలపూడి భాస్కర్ రెడ్డి అన్నారు. మంగళవారం పత్రిక విలేకరులతో మాట్లాడుతూ నూతన గ్రామపంచాయతీలు ఏర్పడినప్పటికీ, రెవెన్యూ గ్రామ హోదా లేకపోవడం వల్ల గ్రామ ప్రజలు భూములకు సంబంధించిన రికార్డులు, పట్టాదారు పాస్‌బుక్కులు, ధరణి/భూ రికార్డులు, భూ సర్వే, ఇతర రెవెన్యూ సేవల కోసం సమీపంలోని మరో రెవెన్యూ గ్రామంపై ఆధారపడాల్సి వస్తోంది. దీనివల్ల గ్రామ ప్రజలకు అనవసరమైన ఇబ్బందులు, సమయం మరియు ఖర్చు పెరుగుతున్నాయి. కావున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన ప్రతి గ్రామపంచాయతీని ప్రత్యేక రెవెన్యూ గ్రామపంచాయతీగా /రెవెన్యూ గ్రామంగా గుర్తించి, ఆయా గ్రామాలకు ప్రత్యేక రెవెన్యూ రికార్డులు, సరిహద్దులు మరియు అవసరమైన పరిపాలనా సౌకర్యాలు కల్పించాలని కోరుతున్నాము.

**ప్రధానంగా కోరుతున్న డిమాండ్లు:**

రాష్ట్రంలోని ప్రతి నూతన గ్రామపంచాయతీకి ప్రత్యేక రెవెన్యూ గ్రామ హోదా కల్పించాలి. ఆయా గ్రామాలకు ప్రత్యేక రెవెన్యూ రికార్డులు, గ్రామ సరిహద్దులు ఏర్పాటు చేయాలి. భూ సర్వే మరియు భూ రికార్డులను సంబంధిత గ్రామం పేరుతోనే నిర్వహించాలి. గ్రామ ప్రజలకు అవసరమైన రెవెన్యూ సేవలు సులభంగా అందేలా చర్యలు తీసుకోవాలి. నూతన గ్రామపంచాయతీలకు ప్రత్యేకంగా అభివృద్ధి నిధులు మరియు పరిపాలనా సౌకర్యాలు కల్పించాలి. ప్రతి గ్రామానికి ప్రత్యేక గుర్తింపు ప్రతి గ్రామ ప్రజలకు సులభమైన పరిపాలన" అనే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్రంలోని అన్ని నూతన గ్రామపంచాయతీలను రెవెన్యూ గ్రామాలుగా ప్రకటించేందుకు ప్రభుత్వం



తక్షణమే తగిన ఉత్తర్వులు జారీ చేయాలని కోరుతున్నాము.

# దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రిలో 5 పడకల నుంచి 10 పడకల డయాలసిస్ కేంద్రం ప్రారంభం





**ఆర్తో సదరం క్యాంపు ప్రారంభించిన ఎమ్మెల్యే కలెక్టర్**

**దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్**

దేవరకొండ నీలగిరి వార్త

ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో 1000 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా దేవరకొండ నియోజకవర్గంలో ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు, ప్రభుత్వ సౌకర్యాలు అందుబాటులోకి తీసుకువచ్చే దిశగా పలు కీలక కార్యక్రమాలు చేపట్టినట్లు దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ తెలిపారు.

దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రిలో గతంలో లి5 పడకల సామర్థ్యంతో ఉన్న డయాలసిస్ కేంద్రాన్ని 10 పడకలకు విస్తరించి అవసరమైన వైద్య పరికరాలు, మౌలిక సదుపాయాలతో అందుబాటులోకి తీసుకువచ్చారు. జిల్లా కలెక్టర్ శ్రీ చంద్రశేఖర్ , డిఎంహెచ్ఓ ఆర్డీవో వైద్యాధికారులు, వైద్య సిబ్బందితో కలిసి ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఈ కేంద్రాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కిడ్నీ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న పేద, మధ్యతరగతి ప్రజలు డయాలసిస్ కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా దేవరకొండలోనే మెరుగైన వైద్య సేవలు అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మౌలిక వసతులు పెంచడంతో పాటు, పేదలకు ఉచితంగా నాణ్యమైన వైద్యం అందేలా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. దివ్యాంగులు పింఛన్ తదితర ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందేందుకు అవసరమైన లిసదరం సర్టిఫికెట్ కోసం గతంలో నల్లగొండ జిల్లా కేంద్రంలోని ఆసుపత్రికి వెళ్లాల్సి వచ్చేదని దీనివల్ల దివ్యాంగులు, వారి కుటుంబ సభ్యులు అనేక ఇబ్బందులు ఎదుర్కొనేవారని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సమస్యను గుర్తించి, దివ్యాంగులకు సేవలను వారి ఇంటి ముంగిటకు తీసుకువచ్చే ఉద్దేశంతో లిదేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రిలోనే వారానికి రెండు రోజులు సదరం క్యాంపులు నిర్వహించే విధంగా ప్రత్యేక కేంద్రాన్ని జిల్లా కలెక్టర్, వైద్యాధికారులతో కలిసి ప్రారంభించినట్లు చెప్పారు. దివ్యాంగులు సర్టిఫికెట్ కోసం నల్లగొండకు వెళ్లాల్సిన పరిస్థితి ఇక ఉండకూడదు. ప్రయాణ ఖర్చులు, సమయం, శారీరక ఇబ్బందులు తగ్గించి.. ప్రభుత్వ సేవలు వారికి మరింత చేరువ చేయాలన్నదే మా ఉద్దేశం అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధితో తనకు ఉన్న అనుబంధాన్ని ఎమ్మెల్యే గుర్తుచేశారు. 2009లో తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలోనే దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేయడానికి కృషి చేశానని తెలిపారు. అనంతరం ప్రభుత్వ స్థాయిలో జరిగిన ప్రయత్నాలతో ఆసుపత్రి విస్తరణకు మార్గం సుగమమైందన్నారు. గతంలో నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు దేవరకొండ ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంతో ఆసుపత్రి విస్తరణకు కృషి చేశాను. ఇప్పుడు మళ్లీ ప్రజల ఆశీర్వాదంతో ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రిని మరింత బలోపేతం చేస్తున్నాం. ప్రజల ఆరోగ్యం విషయంలో ఎక్కడా రాజీపడే ప్రసక్తే లేదు అని బాలు నాయక్ అన్నారు. దేవరకొండ నియోజకవర్గంలో పరిపాలనను ప్రజలకు మరింత చేరువ చేయడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే తెలిపారు. గతంలో ఆర్డీవో కార్యాలయం మిర్యాలగూడలో ఉండగా, దేవరకొండకు ఆర్డీవో కార్యాలయం తీసుకురావడానికి తాను చేసిన కృషి ఫలించిందని గుర్తుచేశారు. ప్రస్తుతం కొత్తగా ఏర్పడిన మండలాల్లో ప్రజలు వివిధ ప్రభుత్వ శాఖల కోసం వేర్వేరు ప్రాంతాలకు తిరగాల్సిన అవసరం లేకుండా ఒకే చోట అన్ని శాఖల సేవలు అందే విధంగా ఇంటిగ్రేటెడ్ మండల కార్యాలయాల సముదాయాలను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. ప్రస్తుతం దేవరకొండ నియోజకవర్గ ప్రజలు వాహనాల రిజిస్ట్రేషన్ తదితర పనుల కోసం మిర్యాలగూడకు వెళ్లాల్సి వస్తోందని, దీనివల్ల ప్రజలకు సమయం, డబ్బు వృథా అవుతున్నాయని ఎమ్మెల్యే తెలిపారు. దేవరకొండ ప్రజలు వాహన రిజిస్ట్రేషన్ కోసం మిర్యాలగూడకు వెళ్లాల్సిన అవసరం లేకుండా దేవరకొండలోనే ఈ సేవలు అందుబాటులోకి తీసుకురావడానికి అవసరమైన అన్ని ప్రక్రియలను పూర్తి చేశాం. త్వరలోనే దేవరకొండలోనే సంబంధిత కార్యాలయాన్ని ఏర్పాటు చేసి సేవలు అందిస్తాం అని తెలిపారు. రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో దేవరకొండ నియోజకవర్గానికి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను పెద్ద ఎత్తున తీసుకురావడానికి కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే బాలు నాయక్ తెలిపారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని ఒక్కొక్కటిగా నెరవేర్చే దిశగా ముందుకు వెళ్తున్నాం. వైద్యం, విద్య, సాగునీరు, రహదారులు, తాగునీరు, ప్రభుత్వ కార్యాలయాలు, సంక్షేమ పథకాలు.. ఇలా ప్రతి రంగంలో దేవరకొండ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడమే నా లక్ష్యం. నా హయాంలోనే సాధ్యమైనంత ఎక్కువ అభివృద్ధి పనులు పూర్తి చేసి దేవరకొండను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తాను అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు వేగంగా, పారదర్శకంగా, అందుబాటులో ఉండేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ డీఎంహెచ్వో, దేవరకొండ ఆర్డీవో పద్మప్రియ, పట్టణ మున్సిపల్ చైర్మన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు, మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవరెడ్డి, మాజీ మున్సిపల్ ఛైర్మన్లు ఆలంపల్లి నర్సింహా, వడ్త్య దేవేందర్, హన్మంత్ వెంకటేష్ గౌడ్, దేవరకొండ మండల అధ్యక్షుడు మరుపాకుల సురేష్ గౌడ్, కౌన్సిలర్లు, వివిధ మండలాల అధ్యక్షులు, కాంగ్రెస్ ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు, ఆర్టిఐ నాయకులు, ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారులు, వైద్య సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మద్దిరాల మండల బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం,

మద్దిరాల నీలగిరి వార్త సెప్టెంబర్ 2

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల మండలంలో బిఆర్ ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగినది మద్దిరాల మండల కేంద్రంలో మంగళవారం బిఆర్ ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు

ఈ సమావేశంలో మద్దిరాల మండల పార్టీ అధ్యక్షులు ఎస్ ఏ రజాక్ మాట్లాడుతూ సెప్టెంబర్ 2వ తారీఖు నుండి 8వ తారీఖు వరకు జరుగు కాంగ్రెస్ 1000 రోజుల దగాపై రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు సమరభేరి కార్యక్రమాలు మండలం లోని అన్ని గ్రామాల బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు విజయవంతం చేయగలరని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ బెజ్జంకి శ్రీరాం రెడ్డి సర్పంచ్ ల ఫోరమ్ మాజీ అధ్యక్షులు కుందూరు విష్ణువర్ధన్ రెడ్డి మద్దిరాల గ్రామ శాఖ అధ్యక్షులు వడ్డాణం మధుసూదన్ సర్పంచ్ లు రాంపాక నాగరాజు మల్లు కళింగరెడ్డి మునగాల భాస్కర్ రెడ్డి దామర్ల వెంకన్న మల్యాల నర్సయ్య బద్దం అమృతా రెడ్డి మునగాల రాజేంద్రప్రసాద్ రేసు వెంకన్న గాడుదుల లింగరాజు రేసు జగదీష్ బూర్గుల బాను నాగేల్లి శ్రావణ్ బెడద వెంకన్న, సూరినేని తిర్మల్ రావు సూరినేని రాజు నల్ల మధు వెలుగు వెంకన్న వెన్నమల్ల జలందర్ తోట మురళి ఆకుల సత్యం జోగం మహేష్ తాళ్లపల్లి బోస్ పళ్ళ శ్రీకాంత్ చామకూరి సోమయ్య చామకూరి బిక్షం సాధు భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# శిల్పకళ విగ్రహాలను పార్క్ లో ఏర్పాటు చేయాలని కలెక్టర్ ను కోరిన కౌన్సిలర్

**చారిత్రక శిల్పకళా సంపదను కాపాడుకోవాలి**

**16వ వార్డు కౌన్సిలర్ కేతావత్ రూప్ల నాయక్**

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ ఖిల్లా దుర్గం లోని చారిత్రాత్మకమైనటువంటి శిల్పకళా సంపద కలిగిన విగ్రహాలు తోపు ఫిరంగి ఎమ్మార్వో కార్యాలయం లో భద్రపరిచారని అవి చెత్తాచెదారం తో పాటు మూత్ర విసర్జన చేస్తూ రూపాన్ని కోల్పోయే పరిస్థితి చేస్తున్నారని వాటిని తిరిగి ఖిల్లా దుర్గం లోని పార్క్ లో ఏర్పాటు చేయాలని దేవరకొండ 16వ వార్డు కౌన్సిలర్ కేతావత్ రూప్ల నాయక్ కలెక్టర్ బి .చంద్రశేఖర్ కు విన్నవించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ గతంలో భద్రపరిచే దాంట్లో భాగంగా ఎమ్మార్వో కార్యాలయంలో ఉంచారని నానాటికి దాని రూపం కోల్పోయి, అధ్వాన పరిస్థితిలో ఉన్నాయని దాన్ని రక్షిస్తూ పూర్వ వైభవం తీసుకువస్తూ పార్క్ లో ఏర్పాటు చేయాలని కలెక్టర్ ని కోరారు. స్పందించిన కలెక్టర్ కలెక్టర్ మాట్లాడుతూ దానిపై వెంటనే మున్సిపల్ కమిషనర్ కు ఆదేశిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.



# కాంగ్రెస్ 1000 రోజుల విధ్వంస పాలన పై పోరుబాట విజయవంతం చేయాలి

**16 వ, వార్డు కౌన్సిలర్ కేతావత్ రూప్ల నాయక్**

దేవరకొండ నీలగిరి వార్త





కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలనలో ప్రజలకు జరిగిన అన్యాయాలు, ఇచ్చిన హామీల అమలులో వైఫల్యాలను నిరసిస్తూ బుధవారం దేవరకొండ పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగే భారీ ర్యాలీ, మహాధర్నా విజయవంతం చేయాలని 16 వ వార్డు కౌన్సిలర్ కేతావత్ రూప్ల నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవరకొండ పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల నుంచి భారీ ర్యాలీ ప్రారంభమై, బస్‌స్టాండ్ వద్ద మహాధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని, ప్రజా సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహిస్తోందని ఆయన విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని తెలిపారు. ఈ ధర్నా పోరుబాట ధర్నాలో పార్టీ శ్రేణులు కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని తెలిపారు.

# ఈనెల 3న ఎక్సైజ్ కార్యాలయంలో పట్టుబడిన వాహనాల వేలం పాట

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ డివిజన్ వ్యాప్తంగా వివిధ నాటు సారా సరఫరా, తయారీలో పట్టుబడిన వాహనాలు ఈనెల 3 న , ఎక్సైజ్ కార్యాలయం వద్ద వేలంపాట నిర్వహిస్తున్నట్లు ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్ తెలిపారు. ఆసక్తిగల కొనుగోలుదారులు ఎక్సైజ్ శాఖ పేరు మీద ద్విచక్ర వాహనానికి 10 000 వేల రూపాయలు ఫోర్ వీలర్ కు 30,000 వేల రూపాయలు డిడి తీసి వేలంపాటలో పాల్గొనాలని తెలిపారు. దేవరకొండ పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణ లోపల గల ఎక్సైజ్ కార్యాలయంలో ఉదయం 10 గంటలకు హాజరై వేలంపాటలో పాల్గొనాలని ఆయన తెలిపారు.





# ప్రజా పాలనలో పేదలకు సంక్షేమ పథకాలు

**స్మార్ట్ కార్డులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్**

దేవరకొండ నీలగిరి వార్త

ప్రజా పాలనలో పేదలకు సంక్షేమ పథకాలను అందించడంతోపాటు విద్య వైద్యం ఆరోగ్యం సాగుతాగునీరుతోపాటు సన్న బియ్యం అందించడంతోపాటు ప్రజాపాలన ప్రభుత్వాన్ని కొనసాగిస్తున్నామని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. మంగళవారం స్థానిక ఫంక్షన్ హాల్ లో నియోజకవర్గ వ్యాప్తంగా స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమం కలెక్టర్ చంద్రశేఖర్ జాయింట్ కలెక్టర్ తో పాటు ప్రజాప్రతినిధులు అధికారులతో కలిసి పంపిణీ చేశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెయ్యి రోజుల ప్రజా ప్రభుత్వ పాలనలో ప్రతి కుటుంబానికి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేరినాయాన్ని తెలిపారు. సన్న బియ్యం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం గృహ అవసరాలకు ఉచిత విద్యుత్తు, ఇందిరమ్మ ఇండ్లు, ఆరోగ్యశ్రీ పరిమితి పెంపు కొత్త రేషన్ కార్డులు, రైతు సంక్షేమ కార్యక్రమాలను చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను చూసి ఓర్వలేని ప్రతిపక్ష పార్టీలు ప్రజాపాలనను రేవంత్ రెడ్డిని టార్గెట్ చేసి మాట్లాడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా కలెక్టర్ అడిషనల్ జాయింట్ కలెక్టర్ ఆర్డీవో తాసిల్దార్ అధికారులు సర్పంచులు మండల పార్టీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు





# తిమ్మారెడ్డిగూడెం,గ్రామంలో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు

## పరిసరాల పరిశుభ్రతే ఆరోగ్యానికి మూలం

## ఎంపీడీవో కుంటల రమేష్ దీన్ దయాల్

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: సెప్టెంబర్ 01**

మునగాల: మండలపరిధిలోని తిమ్మారెడ్డిగూడెంగ్రామంలో గ్రామపంచాయతీ సిబ్బంది, వైద్య సిబ్బందితో శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ ,ఫీవరూసర్వే ని మండల ఎంపీడీవో కుంటల రమేష్ దీన్ దయాల్, సందర్శించారు,ఈసందర్భంగాఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో నీరు నిలువ ఉన్నట్లయితే దోమలు వృద్ధి చెందుతాయని తద్వారా దోమల ద్వారా వ్యాపించే వ్యాధులు వస్తాయని, ఇంటి పరిసరాలలో నీటి నిలువ లేకుండా చూసుకోవాలని వాడని కూలర్లలో నీరు తీసేయాలని, మరుగుదొడ్ల గాలి గొట్టాలకు మెష్ కట్టించాలని, ఇంటి ఆవరణలోని నీరు నిలువవుండే గాబులు,కొబ్బరి బోండాలు, రోళ్ళు, టైర్లు, ప్లాస్టిక్ గ్లాసులు , పూల కుండీలు పరిశీలించి గ్రామ పంచాయతీ కార్మికుల కు అవసరం లేని చెత్త చెదారం అందచేయాలని , ఇండ్లలో నీరు నింపుకునే పాత్రలను వారానికి ఒకసారి ఖాళీ గా శుభ్రం చేసి ఆరబెట్టి మళ్ళీ నింపుకోవాలని, ఇంటి చుట్టూ పరిసర ప్రాంతాలలో నీరు నిలవకుండా చూసుకోవడం వలన దోమల ద్వారా వ్యాపించే మలేరియా, డెంగ్యూ, చికున్ గున్యా, బోదకాలు,మెదడువాపు ఇలాంటి వ్యాధులు రాకుండా ఉంటాయన్నారు.

ఈకార్యక్రమంలో వైద్యఅధికారి డాక్టర్ సుశాంక్, సబ్ యూనిట్ ఆఫీసర్ సముద్రాల సూరి, మరియు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వర్గాల వినోద్ కుమార్, మరియు పంచాయతీకార్యదర్శి యం డి జావీద్ మరియు ఏఎన్ఎం సరిత మరియు ఆశ వర్కర్లు మర్తమ్మ, లక్ష్మమ్మ, తదితరులు పాల్గొన్నారు.



# ఉత్తమ్ దంపతులను విమర్శించే నైతిక హక్కు మల్లయ్యయాదవ్ కు లేదు

**డబ్బాకొట్టు వ్యవహారాన్ని అడ్డుపెట్టుకుని చిల్లర రాజకీయాలు చేస్తే సహించం**

**కాంగ్రెస్ పార్టీ జిల్లాప్రధాన కార్యదర్శి కాలే సామేలు, ఘాటు వ్యాఖ్యలు**

**ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలి**

**మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాసర్ల కోటేశ్వరరావు**

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: సెప్టెంబర్ 01**

మునగాల:కోదాడలో ఇటీవల చోటుచేసుకున్న కనకమ్మ డబ్బాకొట్టు వ్యవహారాన్ని అడ్డుపెట్టుకుని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య చేస్తున్న రాజకీయ విమర్శలు, అనుచిత వ్యాఖ్యలపై కాంగ్రెస్ నాయకులు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. మునగాల మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కాలే సామేలు ఆధ్వర్యంలో పత్రికా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కాలే సామేలు మాట్లాడుతూ.. కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల అభివృద్ధికి కృషి చేస్తున్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి దంపతులను విమర్శించే నైతిక హక్కు మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యకు లేదని ఘాటుగా వ్యాఖ్యానించారు. ప్రజలు ఇప్పటికే తిరస్కరించిన రాజకీయాలను మళ్లీ తెరపైకి తీసుకొచ్చి, ఒక చిన్న వివాదాన్ని అడ్డు పెట్టుకుని చిల్లర రాజకీయాలు చేయడం మల్లయ్యకు తగదన్నారు. అభివృద్ధి పనులు జరుగుతుండటాన్ని చూసి ఓర్వలేకే ప్రభుత్వంపై, ప్రజా ప్రతినిధులపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ప్రజలు ఇచ్చిన తీర్పు నుంచి కూడా గుణపాఠం నేర్చుకోకుండా మళ్లీ అదే తరహా రాజకీయాలకు పాల్పడటం మల్లయ్య రాజకీయ దిగజారుడుతనానికి నిదర్శనమని విమర్శించారు. కోదాడ నియోజకవర్గంలో ఇకపై ఇలాంటి వెకిలి రాజకీయాలు, వ్యక్తిగత విమర్శలు కొనసాగిస్తే కాంగ్రెస్ శ్రేణులు, ప్రజలు గ్రామగ్రామాన నిలదీస్తారని హెచ్చరించారు. ప్రజా సమస్యలపై మాట్లాడాల్సింది పోయి వ్యక్తిగత విమర్శలకు దిగితే ప్రజాక్షేత్రంలోనే తగిన సమాధానం చెబుతామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కాసర్ల కోటేశ్వరరావు మాట్లాడుతూ, కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డిపై మల్లయ్య చేసిన అనుచిత వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకుని, బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజా ప్రతినిధిని గౌరవించకుండా వ్యక్తిగత దూషణలకు







దిగితే కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. ప్రజలు ఎన్నుకున్న నాయకురాలిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని అన్నారు. మల్లయ్య తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోకపోతే మండల కేంద్రం నుంచి డివిజన్ కేంద్రాల వరకు కాంగ్రెస్ శ్రేణులు, ప్రజల నుంచి తీవ్ర నిరసన ఎదుర్కోవాల్సి వస్తుందని కాసర్ల కోటేశ్వ రరావు హెచ్చరించారు. ఈ సమావేశంలో మండలప్రధాన కార్యదర్శులు జిల్లేపల్లి వెంకటేశ్వర్లు, బత్తిని లక్ష్మీనారాయణ, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సాయి, నాయకులు పాషా, నాగయ్య, వెంకన్న, చిన్న, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి.

**పీఆర్సీ, పెండింగ్ డీఏలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్.**

**సీపీఎస్ రద్దు అయ్యే వరకు పోరాటం ఆగదు.**

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: సెప్టెంబర్ 01**

మునగాల:?సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరుతూ తెలంగాణ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం,తెలంగాణ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 1 పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా మంగళవారం స్థానిక ఆర్డీవో కార్యాలయం ఎదుట భోజన విరామ సమయంలో ఉద్యోగులు నిరసన కార్యక్రమం చేపట్టారు. టీఎన్జీవో కోదాడ అధ్యక్షులు గడ్డం చిరంజీవి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్, కాంట్రాక్ట్ మరియు అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా గడ్డం చిరంజీవి మాట్లాడుతూ సీపీఎస్ విధానం వల్ల ఉద్యోగుల భవిష్యత్తు అంధకారంగా మారిందని, తక్షణమే పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పీఆర్సీ నివేదికను అమల్లోకి తేవాలని, పెండింగ్‌లో ఉన్న 6 డీఏ బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరారు. ఉద్యోగులకు రావాల్సిన అన్ని రకాల బకాయిలను ప్రభుత్వం తక్షణమే మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి వెంకట నగేష్, ట్రెజరర్ మహేష్, నాయకులు పులి శ్రీను, పవన్, ముస్తఫా, విక్రమ్, చైతన్య తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ఎల్ఐసి ఆవిర్భావ దినోత్సవం

**వినియోగదారులకు మెరుగైన సేవలందిస్తాం**

**బ్రాంచ్ మేనేజర్ రమేష్ రెడ్డి.**

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: సెప్టెంబర్ 01**

మునగాల:?భారతీయ జీవిత బీమా సంస్థ (ఎల్ఐసి) 70వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని కోదాడ ఎల్ఐసి శాఖా కార్యాలయంలో మంగళవారం ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రాంచ్ మేనేజర్ రమేష్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి అనంతరం ఎల్ఐసి పతాకాన్ని ఆవిష్కరించి, కేక్ కట్ చేసి పాలసీదారులకు, అధికారులకు, ఏజెంట్లకు మరియు సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,దేశంలో కోట్లాది మందికి ఆర్థిక భద్రతను కల్పిస్తూ ఎల్ఐసి అగ్రగామిగా నిలిచిందన్నారు. వినియోగదారుల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ వేగవంతమైన, పారదర్శకమైన సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని పేర్కొన్నారు. ఎల్ఐసి ప్రవేశపెడుతున్న నూతన బీమా పాలసీలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఏజెంట్లు కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏబీఎమ్ రాజశేఖర్ రెడ్డి, ఏజెంట్ల సంఘం అధ్యక్షులు కంజుల మోహన్ రెడ్డి, ఏడియం లు శ్రీనివాస్,నీలిమ, డివో సంఘం అధ్యక్షులు రమేష్, ఏవో రాజశేఖర్, ఏ ఏ ఓ అమర్ సింగ్, రమేష్, క్లాస్ 3ఎంప్లాయిస్ అధ్యక్షులు విజయ శంకర్, కన్నయ్య, లికా నరసింహారావు, పసుపులేటి చిన్న వీరయ్య, కాంతారావు, సూర్యనారాయణ, వెంకటేశ్వర్లు, మదన్మోహన్, అహ్మద్, ఏజెంట్లు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.




# కోదాడఅభయాంజనేయ స్వామి దేవాలయంలో అన్నదానం

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: సెప్టెంబర్ 01**

మునగాల:కోదాడ పట్టణంలోని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయ ప్రాంగణంలో వెలసిన శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో 212 వ మంగళవారం ను పురస్కరించుకుని భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమన్ని ఆలయ కమిటీ సభ్యులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మహిళా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం దాతలు అనంతరపు నాగ చారి, కళ్యాణి, విగ్నేష్, వెలిశాల రామాచారి,నాగమణి సింధు, చరణ్ మరియు నెలవారి దాతలు సహకారంతో ఆలయ కమిటీ సభ్యులు అన్నదానాన్ని ప్రారంభించారు. ఆంజనేయ స్వామి కరుణా కటాక్షంతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో ఆలయకమిటీ అధ్యక్షులు జూకూరి అంజయ్య, అన్నదాననిర్వాహకులుడి. హనుమంతరావు,వి. కృష్ణమూర్తి, సెక్రటరీతిరుపతయ్య,శిరీష,బ్యాట రీచారి ఉమామహేశ్వరరావు,పెద్ది శేషు,ఆకుల పుల్లారావు,క్రాంతి బిఎల్ఎన్ రెడ్డి బి. సత్యం,వి. రామారావు,కె రవి కుమార్,డాక్టర్ శ్రీకాంత్,పీ శ్రీనివాసరావు రామకృష్ణ పవన్,సతీష్,రంగా. శ్రీను,ప్రకాష్,లక్ష్మారెడ్డి, నరేష్, గాంధీ, వి. రాంప్రసాద్, వెంకటకృష్ణ, విశాల్ మిశ్రా, తదితరులు పాల్గొన్నారు.





# 22ఏ భూముల సమగ్ర డేటాను గ్రామాల వారీగా సిద్ధం చేయండి.

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ.**

**నీలగిరివార్త:**

సెక్షన్ 22ఏ పరిధిలోని భూములకు సంబంధించి మండల, గ్రామాల వారీగా సమగ్రంగా పరిశీలించి వాస్తవమైన, ఖచ్చితమైన డేటాను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారుల ను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ కార్యాల యంలో మంగళవారం భూము లు రీ సర్వే, భూ భారతి, సాదా బైనామా, రెవెన్యూ సదస్సు దరఖాస్తులు పరిష్కారం పై రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ, వ్యవసాయే తర భూముల వివరాలను సెక్టార్, గ్రామాల వారీగా ప్రొఫార్మాలో సిద్ధం చేయాలని సూచించారు. డిసెంబర్ 2025 నాటికి సెక్షన్ 22ఏ కింద ఉన్న 1ఏ, 1బీ, 1సీ, 1డీ తదితర కేటగిరీల భూముల వివరాలను క్షుణ్ణంగా పరిశీలిం చి, 2016, 2021 సంవత్సరాల్లో సిద్ధం చేసిన డేటాతో సరిపోల్చాలని తెలిపారు .మండల, గ్రామాల వారీగా భూముల విస్తీర్ణంలో వ్యత్యాసాలు ఉన్నట్లయితే వాటికి గల కారణాలను గుర్తించి, అవస రమైన సవరణలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. తహసీల్దార్ కార్యాలయా ల్లో అందుబాటులో ఉన్న పాత డేటాను సేకరించి, ప్రస్తుత వివరాలతో పోల్చి పూర్తి స్థాయి నివేదికలను సిద్ధం చేయాలని సూచించారు. ఇప్పటి వరకు పూర్తికాని ల్యాండ్ రికార్డుల సవరణలు, ప్రతిపాదనలు, నివేదికల తయారీ పనుల ను వెంటనే ప్రారంభించి పూర్తి చేయా లని ఆదేశించారు. వ్యవసాయ భూము లను వ్యవసాయేతర భూములుగా మార్చి న అంశాలకు సంబంధించి నిబంధనల ప్రకారం ప్రొఫార్మాలు సిద్ధం చేసి, తహసీల్దార్, ఆర్డీవో, రెవెన్యూ అదనపు కలెక్టర్ సంతకాలతో సమర్పించాలని తెలిపారు. ఫారెస్ట్ భూములు, సాగునీటి ప్రాజెక్టులు, సింగరేణి భూములకు సంబ ంధించి భూముల వాస్తవ స్వభావా న్ని పరిశీలించాలని, ల్యాండ్ అక్విజిషన్ యాక్ట్, అవార్డుల వివరాలను పరిగణన లోకి తీసుకుని వ్యవసాయ, వ్యవసాయే తర కేటగిరీలను నిబంధనల ప్రకారం నిర్ధారించాలని సూచించారు. రీ-సర్వే పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు. రీ-సర్వేకు సంబం ధించిన శిక్షణ పొందిన లైసెన్స్‌డ్ సర్వే యర్లు, జీపీఓలను సమన్వయం చేసుకు ంటూ రీ-సర్వే ప్రక్రియను వేగవంతం చేసి పూర్తి చేయాలని తెలిపారు. భూ సర్వే పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని, ప్రతి వారం భూ సర్వే పనులపై సమీక్ష నిర్వహించాలని అధికా రులను ఆదేశించారు.నవంబర్ 30వ తేదీ నాటికి భూములకు సంబంధించిన యాక్షన్ ప్లాన్‌పై పూర్తి వివరాలతో కూడిన నివేదికలను ప్రతి మండల తహ సీల్దార్ జిల్లా కలెక్టర్‌కు సమర్పించా లని ఆదేశించారు. భూ రికార్డుల సవరణలు, 22ఏ భూముల పరిశీలన, రీ-సర్వే, వ్యవసాయ, వ్యవసాయేతర భూముల వర్గీకరణ తదితర అంశాలను సమన్వ యంతో పూర్తి చేయాలని తెలిపారు. 22ఏ భూముల డేటాలో ఎలాంటి తప్పులు, వ్యత్యాసాలు లేకుండా వాస్తవ వివరాలను సిద్ధం చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. నిర్ణీత గడువులోగా అన్ని మండలాల అధికారులు సమన్వయంతో పూర్తి వివరాలతో కూడిన నివేదికలను కలెక్టర్ కార్యాలయానికి సమర్పించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదన పు కలెక్టర్ అశోక్ కుమార్, శిక్షణా డి ప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, అన్ని మండ లాల తహసీల్దార్ లు తదితరులు పాల్గొ న్నారు.

# పూనెం సరోజకు ఘన సన్మానం

**జిల్లా మహిళా కమిటీ సెక్రటరీగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా అభినందనలు**

**నీలగిరివార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహిళా కమిటీ సెక్రటరీగా పదవీ బాధ్యతలు స్వీకరించిన రేణుక అక్షర మహిళా మండలి అధ్యక్షురాలు పూనెం సరోజకు ఘన సన్మానం లభించింది. మంగళవారం మణుగూరులోని రేణుక చౌదరి క్యాంపు కార్యాలయంలో రేణుక అక్షర మహిళా మండలి ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూనెం సరోజను శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా మహిళా కమిటీ సెక్రటరీగా ఆమె నియామకం పట్ల పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు, ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. మహిళా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తూ, మహిళలకు మరింత అండగా నిలవాలని వారు ఆకాంక్షించారు. అదే విధంగా పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడంలో పూనెం సరోజ కీలక పాత్ర పోషించాలని అభిప్రాయపడ్డారు. నూతన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ మహిళా సంక్షేమం, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పలువురు నాయకులు ఆకాంక్షిస్తూ ఆమెకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొని పూనెం సరోజకు శుభాకాంక్షలు తెలిపారు.

# ఎమ్మార్పీఎస్ మోమిన్పేట్ మండల కమిటి అధ్యక్షుడిగా దండు అమోస్ మాదిగ..

ఎం ఎస్ ఎఫ్ (మాదిగ స్టూడెంట్ మాదిగ) మోమిన్పేట్ మండల అధ్యక్షుడిగా యిర్లపల్లి శ్రీకాంత్ మాదిగ..

ఎం ఎస్ పి (మహాజన సోషలిస్ట్ పార్టీ) మోమిన్పేట్ మండల కమిటి అధ్యక్షుడిగా - రత్నం మాదిగ..


సెప్టెంబర్ 9న చలో వరంగల్ ఎమ్మార్పీఎస్ జాతీయ మహా సభను విజయవంతం చేద్దాం..

అసమానతలను లేని సమాజాన్ని నిర్మిద్దాం..

వికారాబాద్ జిల్లా ఇంచార్జి గట్టగల్ల ప్రశాంత్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా మాజీ అధ్యక్షుడు కొడిగంటి మల్లికార్జున్ మాదిగ..

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

మంగళవారం,ఎమ్మార్పీఎస్ మోమిన్పేట్ మండల ఇంచార్జలు మల్లికార్జున్ మాదిగ,గుట్టకిందిఖు మాదిగ,చిట్టిగిద్ద కిష్టయ్య మాదిగ, ప్రవీణ్ మాదిగ, ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ మోమిన్పేట్ మండల కమిటి ఎన్నిక సమావేశం మోమిన్పేట్ మండల కేంద్రంలో నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ వికారాబాద్ జిల్లా ఇంచార్జి(రాష్ట్ర కార్యదర్శి) గట్టగల్ల ప్రశాంత్ మాదిగ, మరియు ఎమ్మార్పీఎస్ జిల్లా మాజీ అధ్యక్షుడు కొడిగంటి మల్లికార్జున్ మాదిగ,పరిగి ఇంచార్జి గుట్టకింది రవి మాదిగ, హాజరు అయ్యారు..ఎమ్మార్పీఎస్, మోమిన్పేట్మండల కమిటి ఎన్నిక చేశారు.మండల కమిటి అధ్యక్షుడిగా దండు అమోస్ మాదిగ,అధికార ప్రతినిధి అక్షయ్ మాదిగ, ప్రధాన కార్యదర్శలు దండు సుధీర్ మాదిగ, ఉప అధ్యక్షుడిలు ఉద్దాల ధనరాజ్ ప్రశాంత్ మాదిగ,



కోశాధికారి డి, నారాయణ్ మాదిగ, కార్యదర్శిలు శరత్ మాదిగ, సురేష్ మాదిగ లను నియమించారు..అనంతరం ఈ సమావేశన్నీ ఉద్దేశించి జిల్లా ఇంచార్జి గట్టగల్ల ప్రశాంత్ మాదిగ,జిల్లా మాజీ అధ్యక్షుడు కొడిగంటి మల్లికార్జున్ మాదిగ,మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ వర్గీకరణ ఫలాలు అందుకోవాలి సూచించారు, మాదిగ జాతి అన్ని రంగాల్లో ముందుకు తేవాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ మందకృష్ణమాదిగ గారు 32సం" రాలుగా అహర్నిశలు శ్రమిస్తున్నారు ఎమ్మార్పీఎస్ లక్ష్యం అసమానతలు లేని సమాజాన్ని నిర్మించడమేనని అన్నారు మాదిగ జాతి హక్కులు కోసం ఆత్మగౌరం కోసం, శ్రమిస్తున్నారు ఆయన ఉద్యమానికి మద్దతుగా దోమ మండలం నుంచి ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయాలని కోరారు...అలాగే సెప్టెంబర్ 9న వరంగల్ వేదికగా ఎమ్మార్పీఎస్ జాతీయ మహా సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు అనంతరం నూతన కార్యవర్గానికై నియామక పత్రాన్ని అందించారు..అంతరం మోమిన్పేట్ కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు మండల వ్యాప్తంగా అన్ని వర్గాలకు అండగా ఉండాలని కమిటి సభ్యులకు సూచించారు..ఈ కార్యక్రమంలో ఎం ఎస్ ఎస్ వికారాబాద్ జిల్లా ఇంచార్జి శివాజీ మాదిగ,ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు చిట్టి గిద్ద కిష్టయ్య, రవి. మాదిగ, అనంతయ్య మాదిగ, ప్రవీణ్ మాదిగ,అనిల్ మాదిగ, చిట్టిబాబు మాదిగ, నగేష్ మాదిగ, బాబు మాదిగ, భాబేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు..

# గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్లతోనే పేదల సొంతింటి కల నెరవేరుతుంది..!!

గ్రామ సర్పంచ్ గొల్ల శ్రీనివాస్

గ్రామంలో ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యం గ్రామ ఉపసర్పంచ్. ప్రభావతి రత్నం

గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు వచ్చిన ప్రతి ఒక్కరు త్వరగా పూర్తి చేసుకోవాలి గ్రామ పంచాయతీ కార్యదర్శి.. శ్రీశైలం

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

**నవాబు పేట్ మండలం.**

కాంగ్రెస్ ప్రభుత్వ పాలనతోనే పేదల సొంతింటి కల నెరవేరుతుందని కడిచర్ల గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం నవాబుపేట్ మండలంలోని కడిచర్ల గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ముగ్గు పోసే కార్యక్రమాన్ని నిర్వహించారు.గ్రామానికి చెందిన గొల్ల లక్ష్మి--మల్లయ్య, పెద్ద గొల్ల లావణ్య--జగదీష్,దోరటి అఖిల--యేసయ్య,ఊరడి సుగుణ--అంజయ్య కుటుంబాలకు మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ముగ్గు పోశారు.ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. కడిచర్ల గ్రామంలో మొత్తం 23 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా, ఇప్పటికే 15 ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయని తెలిపారు.



మంగళవారం మరో నాలుగు ఇళ్ల నిర్మాణ పనులను ప్రారంభించినట్లు చెప్పారు. మిగిలిన ఇళ్ల నిర్మాణాలను కూడా లబ్ధిదారులు త్వరితగతిన పూర్తి చేసుకునేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.అర్హులైన పేద కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయడం అభినందనీయమన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకుని ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి శ్రీశైలం,ప్రభావతి రత్నం, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ ఐ.డి.ఓ.సీ సమావేశపు హాలులో

వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల నిర్వహణ, నిమజ్జన ఏర్పాట్ల పై సమావేశం

**నీలగిరి వార్త**

ప్రశాంత వాతావరణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు. మంగళవారం ఐ.డీ.ఓ.సీ కార్యాలయంలోని సమావేశపు హాలులో విఎ అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులు సమావేశాలు నిర్వహించాలని పేర్కొన్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలు మొదటి రోజు నుండి నిమజ్జనం వరకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ప్రశాంత వాతావరణంలో, అవాంచనీయ సంఘటనలు తావు లేకుండా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.మండపాలకు విద్యుత్ ఏర్పాటుకు తప్పని సరిగా విద్యుత్ శాఖ నుండి అనుమతి తీసుకోవాలని చెప్పారు. ఎలాంటి ప్రమాదాలు జరగకుండా రక్షణ చర్యలుపై విద్యుత్ అధికారులు మండపాల్లో ఆడిట్ నిర్వహించాలని సూచించారు. విద్యుత్ తీగలకు తగల కుండా ఎత్తు తక్కువ ఉండే విగ్రహాలు ఏర్పాటు గ్రహాలు వచ్చే అవకాశం ఉన్నందున యంత్రాంగం సూచిలు వెంటనే చేపట్టి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు.వినాయక నిమజ్జనానికి వినియోగించే వాహనాలను ముందఎకు అతీతంగాణపతులను పూజించాలని, రసాయనాలు, ేణుగోపాల్,భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాళ్ శ్రేష్ఠ,డీ.ఆర్.ఓ పద్మావతి,డీ.టీ.ఓ వెంకట రమణ,జిల్లా ఇంచార్జ్ ఎక్సైజ్ ఈ.ఎస్ జానయ్య, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి క్రాంతి కుమార్, డీ.ఎం.హెచ్.ఓ డాక్టర్ తుకారాం రాథోడ్, విద్యుత్ శాఖ ఎస్.ఈ మహేంద్ర, కొత్తగూడెం మున్సిపల్ కార్పోరేషన్ కమిషనర్ సుజాత,ఐటీసీ,సింగరేణి సంస్థ ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు,కొత్తగూడెం గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు యెర్రా కామేష్, సభ్యులు దారా రమేష్, లక్ష్మణ్,వందనపు శ్రీధర్,మహేష్,సుజాత,విజయలక్ష్మి, యాకయ్య, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి ఆయకట్టుకు పాలమూరు భరోసా..

**నీలగిరి వార్త**

వట్టెం రిజర్వాయర్ నుంచి కేఎల్ఐ 29వ ప్యాకేజీకి నీటి తరలింపు వట్టెం రిజర్వాయర్ వద్ద తూము నిర్మాణం పూర్తి 3 కి.మీ లింక్ కెనాల్ నిర్మాణానికి సర్కార్ గ్రీన్‌సిగ్నల్ లింక్ కెనాల్ కోసం 23 ఎకరాల భూసేకరణకు నోటిఫికేషన్ వట్టెం నుంచి లింక్ కెనాల్ ద్వారా 1,600 క్యూసెక్కుల నీటి తరలింపు కేఎల్ఐ 29వ ప్యాకేజీ మెయిన్ కెనాల్‌కు అనుసంధానం నాగర్‌కర్నూల్, తాడూరు, మిడ్జిల్, ఊర్కొండ, కల్వకుర్తి, వంగూరు మండలాలకు ప్రయోజనం సుమారు 1.50 లక్షల ఎకరాలకు సాగునీటి భరోసా డీ-82 మెయిన్ కెనాల్ పరిధిలోని మరో లి50 వేల ఎకరాలకు ప్రయోజనం టెయిల్ ఎండ్ రైతుల సాగునీటి కష్టాలకు త్వరలో చెక్ జంగారెడ్డిపల్లి నుంచి నాగిళ్ల వరకు చివరి ఆయకట్టుకు నీరు అందే అవకాశం వట్టెం లింక్ కెనాల్‌తో నీటి పంపిణీ సమస్యలకు పరిష్కారం లింక్ కెనాల్, ఇతర నిర్మాణాలకు సుమారు రూ.35 కోట్ల అంచనా వ్యయం అనుమతులు పూర్తికాగానే నాలుగు నెలల్లో లింక్ కెనాల్ పనులు పూర్తి చేస్తాం నాగర్‌కర్నూల్ ఇరిగేషన్ అధికారి పార్థసారథి



# సింగరేణిలో కార్మికుల ఆవేదన.. కాంగ్రెస్ సర్కార్‌పై ఆగ్రహం

మెడికల్ బోర్డుల సంఖ్య పెంచాలంటూ నల్ల బ్యాడ్జీలతో నిరసన

అనారోగ్య కార్మికులకు న్యాయం చేయాలి --- తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం డిమాండ్

**నీలగిరి వార్త**

సింగరేణి కార్మికుల సమస్యలపై మరోసారి పోరాట పంథా మొదలైంది. అనారోగ్యంతో బాధపడుతున్న కార్మికులకు మెడికల్ బోర్డు ద్వారా న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం గోలేటి వర్క్‌షాప్, గోలేటి స్టోర్స్ వద్ద నల్ల బ్యాడ్జీలతో నిరసన చేపట్టారు.నెలకు మూడు మెడికల్ బోర్డులు నిర్వహించాలి..సింగరేణిలో మెడికల్ బోర్డుల నిర్వహణలో జాప్యం కారణంగా అనారోగ్యంతో బాధపడుతున్న కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సంఘం నాయకులు ఆరోపించారు. అనారోగ్యంతో విధులు నిర్వహించలేని ప్రతి కార్మికుడికి మెడికల్ బోర్డు నిర్వహించి, వైద్యపరంగా అర్హత ఉన్న వారికి నిబంధనల ప్రకారం మెడికల్ అన్‌ఫిట్ చేయాలని డిమాండ్ చేశారు. నెలకు కనీసం మూడు మెడికల్ బోర్డులు నిర్వహించాలని స్పష్టం చేశారు.కార్మికుల సమస్యలను పరిష్కరించాల్సిన గుర్తింపు పొందిన సంఘాలు యాజమాన్యానికి తొత్తులుగా మారాయని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నాయకులు తీవ్రస్థాయిలో విమర్శించారు. కార్మికుల గొంతుకగా నిలవాల్సిన సంఘాలు యాజమాన్యానికి అనుకూలంగా వ్యవహరిస్తుండటంతో కార్మికులకు తీరని నష్టం జరుగుతోందని ఆరోపించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సింగరేణి కార్మికుల సమస్యలకు పరిష్కారం లభించలేదని నాయకులు విమర్శించారు. కార్మికుల సంక్షేమం, హక్కుల పరిరక్షణలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. కార్మికుల సమస్యలను నిర్లక్ష్యం చేస్తే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ మంగిలాల్, పిట్ సెక్రటరీలు శ్రీనివాస్, గణపతి రమేష్, అఫ్రోజ్, ఏరియా ఆర్గనైజింగ్ సెక్రటరీ వెంకటేష్, సురం వెంకటేశ్వర్లు, సురేష్, వైకుంఠం, లక్ష్మీనారాయణ, రసూల్ తదితరులు పాల్గొన్నారు.



# రైతుల వ్యవసాయ అవసరాలకు సహకార సంఘం ద్వారా రుణాలు

-రూ.31.80లక్షల విలువ గల చెక్కులు అందించిన సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్

**నీలగిరి వార్త**

రైతుల వ్యవసాయ అవసరాల కోసం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా రైతులకు కర్షక మిత్ర రుణాలు మంజూరు చేసినట్లు మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా మంథని పట్టణంలోని సంఘ కార్యాలయంలో రుణాలు మంజూరైన రైతులకు సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ సంఘ కార్యదర్శి బొద్దుల సమ్మయ్య తో కలిసి రుణ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ రైతులకు వ్యవసాయ పనులకు అవసరమైన ఆర్థిక సహకారం సూచించారు. రైతుల సంక్షేమం కోసం సహకార సంఘం ద్వారా మరిన్ని రుణ సదుపాయాలు అందించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పర్షవేన సంతోష్ కు రూ.7.80లక్షలు, మీసాల రవి, పర్షవేన బాలరాజు, నాగుల జగన్, అనవేన రాజేశ్వరి కి రూ.6లక్షల చొప్పున మంజూరు కాగా, చెక్కులు అందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో సహకార సంఘం పాలకవర్గ సభ్యులు, సిబ్బంది, రైతులు రుణ లబ్ధిదారులు పాల్గొన్నారు.



## పల్స్ ఫార్మాస్యూటికల్స్ అధినేత కాట్రగడ్డ వేంకట రాంబాబు కి డి ఎస్ ఆర్ కె ప్రసాద్ ఘన సన్మానం..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త ..**

పల్స్ ఫార్మాస్యూటికల్స్ అధినేత కాట్రగడ్డ వేంకట రాంబాబు కి శుభాకాంక్షలు తెలిపిన ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డి ఎస్ ఆర్ కె ప్రసాద్. నోటి ద్వారా తీసుకునే విటమిన్ డి 3 మరింత సమర్థవంతంగా పనిచేసేందుకు ఉపయోగపడే నానో–క్వారియర్ సాంకేతికత ఆధారిత ఎన్ ట్రాఫ్ట్ విటమిన్ డి 3 ఔషధానికి తాజాగా డ్రగ్స్ కంట్రోలర్ జనరల్ ఆఫ్ ఇండియా (డి సి జి ఐ) ఆమోద ముద్ర వేసిన సందర్భంగా పల్స్ ఫార్మాస్యూటికల్స్ కంపెని అధినేత కాట్రగడ్డ వెంకట రాంబాబు ని మాదాపూర్ లోని వారి కార్యాలయంలో కలిసి వారికి సాంప్రదాయ శాలువా తో సత్కరించి వారికి హృదయ పూర్వక శుభాకాంక్షలు, అభినందనలు తెలిపిన శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్. అకుంఠిత దీక్షతో ఎంతో కృషి చేసి ఎంతో మందికి స్ఫూర్తిని నింపిన కాట్రగడ్డ వెంకట రాంబాబు ఇలాంటి ఎన్నో విజయాలను అందుకోవాలని, మరెంతో మందికి స్ఫూర్తి గా నిలవాలని డి ఎస్ ఆర్ కె ప్రసాద్ ఆకాంక్షించారు .



## నవోదయ యువజన సంఘం నూతన అధ్యక్షుడిగా. బట్ట ఈశ్వర్ ప్రసాద్ ఎంపిక

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిది**

**నవాబు పెట్ మండలం**

నవాబుపేట్ మండల పరిధిలోని ఎకమామిడి గ్రామంలోని నవోదయ యువజన సంఘం నూతన అధ్యక్షుడిగా బట్ట ఈశ్వర్ ప్రసాద్ లాటరీ సిస్టం ద్వారా ఎన్నికయ్యా రు ఉపాధ్యక్షుడిగా మొగులుజాల నర్సింలు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు బట్ట ఈశ్వర్ ప్రసాద్ మాట్లాడుతూ నవోదయ యువజన సంఘం అధ్యక్ష పదవి తనకు అప్పగించినందుకు గ్రామ పెద్దలకు యువతకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలోని యువతకు సంబంధించిన కార్యక్రమాలను సమయస్ఫూర్తితో ముందుకు తీసుకు వెళ్లేందుకు కృషి చేస్తానన్నారు అదేవిధంగా. సంఘం తరపున ఎలాంటి కార్యక్రమాలను చేసిన ఎలాంటి రాజకీయ నాయకుల కు సంబంధం లేకుండా నవోదయ యువజన సంఘం సంబంధించిన సీనియర్లకు మాజీ అధ్యక్షుల సలహాల మేరకు కమిటీ మేరకు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో. కార్యదర్శి, ముక్కు కుమార్, సహాయ కార్యదర్శి ఎం అరుణ్, కోశాధికారి, పి నర్సింలు, క్రీడల సహాయ శాఖ. గడ్డం రాజేందర్. వీరితోపాటు కార్యవర్గ సభ్యులు మాజీ అధ్యక్షులు నవోదయ యువజన సంఘం సీనియర్లు యువకులు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలపను. అమలు చేయాలని, కోరుతూ కార్మిక వర్గం పోరుబాట

### బి ఆర్ టి యు. జిల్లా అధ్యక్షులు టైగర్ కృష్ణయ్య

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**



రాష్ట్రంలోని కార్మిక వర్గానికి ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను 100 రోజుల్లో అమలు చేస్తామని చెప్పి, నేటికి 1000 రోజులు గడుస్తున్న, అమలు చేయలేదని నిరసన వ్యక్తం చేస్తూ,సెప్టెంబర్ 2వ, తేదీ నుండి 10వ ,తేదీ వరకు, జిల్లాలోని కార్మిక వర్గం పెద్ద ఎత్తున,ధర్నాలు, ఆందోళన ,పోరాట, నిరసన కార్యక్రమాలు , జిల్లా అధికారులకు వినతి పత్రాలు ఇవ్వడం లాంటి కార్యక్రమాలు, నిర్వహిస్తుందని, బి ఆర్ టి యు, జిల్లా అధ్యక్షులు టైగర్ కృష్ణయ్య పిలుపునిచ్చారు. కార్మికులకు కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను ఏ ఒక్కటీ అమలు చేయకపోవడం సిగ్గుచేటని కృష్ణయ్య విమర్శించారు .అబద్దాల హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి భూదందలు తప్ప, అబద్ధాలు మాట్లాడడం తప్ప ,మూడు సంవత్సరాలలో, వెయ్యి రోజుల్లో, చేసింది ఏం లేదని విమర్శించారు. తెలంగాణ ప్రజలు. కార్మికులు. ఉద్యోగులు. నిరుద్యోగులు. జెడ్ జి .విద్యార్థులు, అన్ని గమనిస్తున్నారని, గుర్తు చేశారు. కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయనందున కార్మిక వర్గం నిరసనగా, ఆందోళన, పోరాటాలు , చేస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ ఉద్యోగులు, మున్సిపల్ కార్మికులు ,విద్యుత్ కార్మికులు ,ఫీల్డ్ అసిస్టెంట్లు, ఐకెపి ఉద్యోగులు ,భవన నిర్మాణ కార్మికులు ,ఆటో కార్మికులు, మధ్యాహ్న భోజన కార్మికులు, మెడికల్ రంగంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు, ప్రైవేట్ పరిశ్రమల కార్మికులు ,ఆర్టీసీ కార్మికులు, మున్సిపల్ ఆర్ .పి లు ఇతర రంగాల కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు నిస్తున్నాను.

## ఔట్సోర్సింగ్ మెడికల్ అండ్ హెల్త్ లో పనిచేస్తున్న ఉద్యోగులకు నెలకు 30 వేల చొప్పున జీతం చెల్లించాలి

### బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు టైగర్ కృష్ణయ్య

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

మెడికల్ అండ్ హెల్త్ లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అండ్ అవర్ సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనాలు నెలకు జీతం 30 వేల, చొప్పున చెల్లించాలని, వారందరినీ వెంటనే పర్మినెంట్ చేయాలని, బి. ఆర్. టి. యు, వికారాబాద్ జిల్లా అధ్యక్షులు టైగర్ .కృష్ణయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నేడు, బి ఆర్ టి యు ,రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నేటి నుండి పదో తారీకు వరకు, కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ఇచ్చిన, హామీలను అమలు చేయాలని కోరుతూ, బి ఆర్ టి యు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు, కార్మికుల, ఉద్యోగుల, హక్కుల పైన ఆందోళన పోరాటం చేస్తుందని ,అందులో భాగంగానే నేడు మెడికల్ అండ్ హెల్త్ కాంట్రాక్టు అండ్ ఔట్సోర్సింగ్ కార్మికుల ధర్నాని స్థానిక వికారాబాద్ గవర్నమెంట్ హాస్పిటల్ ముందు, నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి బి ఆర్ టి యు వికారాబాద్ జిల్లా అధ్యక్షులు టైగర్ కృష్ణయ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ....ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేస్తామని, వారందరికీ కనీస వేతనాలు అమలు చేస్తామని, ఉద్యోగ భద్రత కల్పిస్తామని, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తామని, ఈఎస్ఐ, పీఎఫ్, పకడ్బందీగా అమలు చేస్తామని, నెలలో మొదటి తారీకు నాడే జీతాలు చెల్లిస్తామని, వీటి అన్నిటిని 100 రోజుల్లో అమలు చేస్తామని చెప్పి, నేటితో 1000 రోజులు గడుస్తున్న, కాంగ్రెస్ పార్టీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు, అమలు చేయకపోవడం సిగ్గుచేటు అన్నారు, కార్మికులకు ఇచ్చిన మాట, నిలబెట్టుకోలేని ముఖ్యమంత్రి అసమర్ధ ముఖ్యమంత్రి, అని తీవ్రంగా విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కార్మికులకు, ఉద్యోగులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని నిలబెట్టుకోకపోవడం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసమర్ధతకు నిదర్శనమని విమర్శించారు. ఎన్నికల ముందు ఆరు




గ్యారెంటీలు, 420 హామీలతో, మేనిఫెస్టో తయారుచేసిన కాంగ్రెస్ పార్టీ, అందులో ఏ ఒక్క హామీని కూడా నేటి వరకు, అమలు చేయకపోవడం, ప్రజలను మోసం చేయడమే నని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రోజులు దగ్గర పడ్డాయని కార్మికులు, ఉద్యోగులు, ప్రజల, నిరుద్యోగుల, మహిళలు కాంగ్రెస్ పార్టీపై తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారని గుర్తు చేశారు . రోజురోజుకు బహిరంగ మార్కెట్లో నిత్యవసర ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని, ఇండ్ల కిరాయిలు, పిల్లల స్కూలు ఫీజులు, విపరీతంగా పెరిగాయని, బయట సమాజంలో లిఏమి కొనేటట్టు లేదు ఏమి తినేటట్లు లేదు అన్న చందంగా ఉందన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ,బి ఆర్ టి యు ,జిల్లాలో ఎప్పుడు ముందుంటుందని కార్మికులకు హామీ నిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు నరేష్, కృష్ణ, రాములు ,పోచయ్య, నరేందర్, సురేష్, విజయ్, యాదమ్మ ,లక్ష్మి ,లలిత, అనంత, సురేష్, సురేష్, లలిత మమత మరియు పెద్ద ఎత్తున కార్మికులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఐస్ స్టార్ ప్రణవ్ మాధవ్ సురపనేని ఘనత..

### 17 ఏళ్ల వయసులోనే అంతర్జాతీయ స్థాయిలో సత్తా చాటుతున్న యువ షార్ట్ ట్రాక్ స్పీడ్ స్కేటర్..

**మియాపూర్ నీలగిరి వార్త ..**



తెలంగాణ ప్రభుత్వ పశుసంవర్ధక, డెయిరీ అభివృద్ధి, మత్స్య, క్రీడలు మరియు యువజన సేవల శాఖల మంత్రి వాకిటి శ్రీహరి ని తెలంగాణ సెక్రటేరియట్‌లో యువ షార్ట్ ట్రాక్ స్పీడ్ ఐస్ స్కేటర్ ప్రణవ్ మాధవ్ సురపనేని, ఆయన తల్లిదండ్రులు రఘు కవిత దంపతులు మియాపూర్ డివిజన్ నాయకులు, యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు , చైర్మన్ యలమంచి ఉదయ్ కిరణ్ , అలాగే శ్రీమతి నవ్యశ్రీ , శశి మర్యాదపూర్వకంగా కలిశారు.కేవలం 17 ఏళ్ల వయసులోనే అంతర్జాతీయ స్థాయిలో అద్భుత ప్రతిభను కనబరుస్తూ తెలంగాణతో పాటు భారతదేశానికి గర్వకారణంగా నిలుస్తున్న ప్రణవ్ మాధవ్ సురపనేని సాధించిన విజయాలను ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి అభినందించారు. ఏషియన్ ఓపెన్ షార్ట్ ట్రాక్ ఛాంపియన్‌షిప్ 2026 – – డెహ్రాడూన్ప్రణవ్ ఈ ప్రతిష్టాత్మక పోటీల్లో మూడు పతకాలను సాధించారు.1000 మీటర్ల విభాగంలో రజత పతకం 500 మీటర్ల విభాగంలో కాంస్య పతకం మెన్స్ రిలేలో కాంస్య పతకం. ప్రణవ్ సాధించిన ఇతర ఘనతలు మల్టిపుల్ టైమ్ నేషనల్ ఛాంపియన్‌షిప్ గోల్డ్ మెడల్ట్, వరల్డ్ జూనియర్ కప్స్ మరియు వరల్డ్ జూనియర్ ఛాంపియన్‌షిప్స్‌కు అర్హత కేవలం 17 ఏళ్ల వయసులోనే సీనియర్ వరల్డ్ టూర్‌కు అర్హత.. 2030 ఒలింపిక్స్‌లో భారత్ తరపున ప్రాతినిధ్యం వహించాలనే లక్ష్యంఈ సందర్భంగా ప్రణవ్ మాధవ్ సురపనేనిని ఘనంగా అభినందించి, శాలువాతో సత్కరించారు. క్రీడల పట్ల ఆయన చూపుతున్న అంకితభావం, క్రమశిక్షణ, పట్టుదల మరియు ప్రతిభకు సాధించిన విజయాలు నిదర్శనమని పేర్కొన్నారు.తెలంగాణ నేల నుంచి అంతర్జాతీయ ఐస్ స్కేటింగ్ వేదిక వరకు ప్రణవ్ సాగిస్తున్న ప్రయాణం ఎంతో స్ఫూర్తిదాయకమని అన్నారు. యువ క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను ప్రోత్సహించి, వారికి అవసరమైన అవకాశాలు మరియు సహకారం అందిస్తే అంతర్జాతీయ స్థాయిలో దేశానికి మరిన్ని పతకాలు సాధించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.ప్రణవ్ వంటి యువ ప్రతిభావంతులు తెలంగాణ క్రీడా రంగానికి స్ఫూర్తిగా నిలుస్తున్నారని, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి తెలంగాణకు, భారతదేశానికి మరింత కీర్తి ప్రతిష్ఠలు తీసుకురావాలని ఉదయ్ కిరణ్ ఆకాంక్షించారు.

## కాకతీయనగర్--హిల్ కాలనీ మార్గంలో

## చెత్త డంపింగ్‌పై స్థానికుల ఆగ్రహం






### చెత్త తరలించాల్సిన స్వచ్ఛ ఆటోలే రహదారి పక్కన డంపింగ్ చేస్తున్నాయంటూ ఆరోపణలు

**మల్కాజిగిరి, నీలగిరి వార్త సెప్టెంబర్ 1:**



ఓల్డ్ నేరేడ్‌మెట్‌లోని కాకతీయనగర్ హిల్ కాలనీ నుంచి నేరేడ్‌మెట్‌కు వెళ్లే ప్రధాన రహదారి పక్కన చెత్తను పెద్దఎత్తున డంపింగ్ చేయడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. శ్రేయ హాస్పిటల్ సమీపంలో చెత్త పేరుకుపోవడంతో ఆ ప్రాంతం క్రమంగా డంపింగ్ యార్డ్‌గా మారుతోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ప్రతిరోజూ విద్యార్థులు, ఉద్యోగులు, మహిళలు, వాహనదారులు ఈ మార్గంలో రాకపోకలు సాగిస్తుంటారని, రహదారి పక్కనే చెత్త పేరుకుపోవడంతో దుర్వాసనతో పాటు దోమలు, ఈగల బెడద పెరుగుతోందని స్థానికులు తెలిపారు. వర్షాలు కురిసిన సమయంలో చెత్తతో పాటు మురుగునీరు చేరి పరిస్థితి మరింత దారుణంగా మారుతోందని పేర్కొన్నారు.చెత్తను సేకరించి తరలించాల్సిన స్వచ్ఛ ఆటోలు రహదారి పక్కనే చెత్తను వేస్తున్నాయంటూ స్థానికులు ఆరోపించారు. ప్రజల ఆరోగ్యం, పరిసరాల పరిశుభ్రతను దృష్టిలో ఉంచుకుని అధికారులు వెంటనే స్పందించి చెత్తను పూర్తిగా తొలగించాలని కోరారు.ఈ సమస్యపై బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు తుపాకుల జనార్ధన్, హిల్ కాలనీ అధ్యక్షుడు ప్రదీప్ స్పందిస్తూ మున్సిపల్ అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.తుపాకుల జనార్ధన్ మాట్లాడుతూ:“ప్రజలు నిత్యం ప్రయాణించే రహదారి పక్కన చెత్తను డంపింగ్ చేయడం సరికాదు. చెత్తను వెంటనే తొలగించి, భవిష్యత్తులో ఇక్కడ చెత్త వేయకుండా అధికారులు శాశ్వత చర్యలు తీసుకోవాలి.” కాలనీ అధ్యక్షుడు ప్రదీప్ మాట్లాడుతూ:“కాకతీయనగర్ హిల్ కాలనీ నుంచి నేరేడ్‌మెట్ వెళ్లే ఈ మార్గంలో ప్రతిరోజూ పెద్ద సంఖ్యలో ప్రజలు ప్రయాణిస్తారు. చెత్త పేరుకుపోవడంతో దుర్వాసన, దోమలు, ఈగల సమస్య తీవ్రంగా ఉంది. అధికారులు వెంటనే డంపింగ్‌ను తొలగించి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి.”స్థానికుల డిమాండ్:రహదారి పక్కన పేరుకుపోయిన చెత్తను వెంటనే తొలగించి, ఇకపై అక్కడ చెత్త డంపింగ్ జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు మల్కాజిగిరి మున్సిపల్ అధికారులను కోరారు.



## తెలంగాణ ఫార్మా కౌన్సిల్ సభ్యునికి సన్మానం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి రక్తదాతల సమూహం మరియు ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవిఎఫ్) ల ఆధ్వర్యంలోతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఏర్పాటుచేసిన ఫార్మ కౌన్సిల్ బోర్డులో రాష్ట్ర ప్రభుత్వం నామినేట్ చేసిన ఐవిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చిలువేరి మారుతిని సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు మాట్లాడుతూ రక్తదాన శిబిరాలను నిర్వహిస్తూ,ఆధ్యాత్మిక కార్యక్రమాలకు,అన్నదాన కార్యక్రమాలకు చేయూతనివ్వడమే కాకుండా సామాజిక బాధ్యత కలిగిన చిలువేరి మారుతికి తెలంగాణ ఫార్మా కౌన్సిల్ సభ్యునిగా అవకాశం రావడం అభినందనీయమని, వారిని సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు డాక్టర్ వేద ప్రకాష్, అధ్యక్షులు జమీల్ అహ్మద్,ఐవిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎర్రం చంద్రశేఖర్,ఉపాధ్యక్షులు పర్ష వెంకటరమణ, ఐవిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి దొంతి సుధాకర్, టాస్క్ సభ్యులు కొంక దేవేందర్ లు పాల్గొనడం జరిగింది.



## తాటి మెడికల్ రాజు కుటుంబాన్ని పరామర్శించిన టి జె ఏ జిల్లా కమిటీ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లాలోని టిజెఏ సభ్యుడు రిపోర్టర్ అయినట్టి తాటి మెడికల్ రాజు అన్నయ్య కంచరి తాటి శ్రీనివాస్ గుండెపోటుతో కొద్ది రోజుల క్రితం మరణించినందున మంగళవారం టి జె ఏ కామారెడ్డి జిల్లా కమిటీ రామారెడ్డి లోని వారి ఇంటికి వెళ్లి వారిని వారి కుటుంబాన్ని పరామర్శించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎన్ యు జె (ఐ) జాతీయ ఉపాధ్యక్షులు ఉక్కల్కర్ రాజేంద్రనాథ్, టి జె ఏ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు సడక్ సునీల్, టి జె ఏ కామారెడ్డి జిల్లా కార్యదర్శి శ్రీధర్ సి హెచ్, టి జె ఏ సభ్యులు ఎల్లన్న, నవీన్, భైరు, రామ్మూర్తి తో పాటు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ వెయ్యి రోజుల విఫల పాలనపై నిరసన కార్యక్రమాలకు అనుమతి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కాంగ్రెస్ వెయ్యి రోజుల విఫల పాలనపై 2 వ తేదీ నుండి 8 వ తేదీ వరకు జరిపే నిరసన కార్యక్రమాల అనుమతి కొరకు కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్పర్సన్ కాసర్ల గోదావరి స్వామి,సీనియర్ నాయకులు మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు కుంబాల రవి యాదవ్,కౌన్సిలర్స్ హఫీజ్,ప్రభాకర్ యాదవ్,గెరిగంటి స్వప్న లక్ష్మి నారాయణ,మామిండ్ల లక్ష్మణ్ ,బాలమణి,నాయకులు మన్సూర్,జెర్సీ నర్సిములు తదితరులు పాల్గొన్నారు.




## శ్రీమతి గణగోన విజయలక్ష్మి మృతి పట్ల సంతాపం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**



శ్రీమతి గణగోన విజయలక్ష్మి మృతి చెందిన విషయం తెలుసుకున్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ గడ్డం ఇందుప్రియ వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా విజయలక్ష్మి మృతికి తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ, వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులకు ధైర్యంగా ఉండాలని సూచిస్తూ, మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.



# ప్రతీ కులానికి యూనిక్ కోడ్ కేటాయించాలి

**నీల నాగరాజు**

**బిసి విద్యార్థి సంఘం**

**జిల్లా అధ్యక్షులు.**

**సాప శివరాములు సంక్షేమ**

**సంఘం అధ్యక్షులు.**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

జిల్లా కేంద్రంలోని ఆర్&బి గెస్ట్ హౌస్ లో జరిగిన సమావేశం లో నాయకులు మాట్లాడుతూ జనగణన లో కులగణన ను తప్పనిసరి చేస్తూ ప్రతీ కులానికి యూనిక్ కోడ్ కేటాయించాలని డిమాండ్ చేశారు. శాస్త్రీయ పద్ధతిలో జనగణన చేపట్టకపోతే వేల కోట్ల ప్రజాధానం వృధా అవుతుందని అన్నారు.ప్రతీ కులాన్ని నమోదు చేసేలా పారదర్శక విధానంలో లెక్కింపు జరగాలని అన్నారు.దేశవ్యాప్తంగా జరిగే జాతి జనగణలో బీసీ కులగణన చేపడతామని కేంద్ర ప్రభుత్వం ఢిల్లీలో జరిగిన కేంద్ర క్యాబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకొని ప్రకటించింది.కానీ ఇప్పుడు కులగనన శాస్త్రీయమైన పద్ధతిలో చేయకుండా,ఓబీసీ కుటుంబాలను లెక్కించకుండా,బీసీ కాలం లేకుండానే ,రెండవసారి కూడా జాతీయ జన గణన ఆగస్టు 17వ తేదీ నుండి ప్రారంభం మొదలుపెట్టింది.కొంత మంది బిసి వ్యతిరేకులు బీసీ కులగనన‌ను తప్పుదారి పట్టించడానికే రిజర్వేషన్ల వ్యతిరేక ఉద్యమం చేపడుతున్నారు. రిజర్వేషన్ వ్యతిరేక ఉద్యమం చేసేవాళ్లంత దేశద్రోహులే అని అన్నారు.రిజర్వేషన్ల కృత్తిమ వ్యతిరేక ఉద్యమాన్ని నడిపించే వాళ్ళ భరతం పడతాం అన్నారు.దేశంలో బీసీ,ఎస్సీ,ఎస్టీ సామాజిక రిజర్వేషన్లను రద్దు చేయాలని ఢిల్లీలో ఆందోళన చేపట్టడం చాలా సిగ్గుచేటని,80 ఏళ్లుగా దేశాన్ని పందికొక్కుల దోచుకున్న వాళ్ల వారసులే రిజర్వేషన్ల వ్యతిరేక కృతిమ ఉద్యమాన్ని నడిపిస్తున్నారని అన్నారు. దేశవ్యాప్తంగా జరిగే జాతి జనగణలో బీసీ కులగలను చేపట్టి బీసీ కులాల లెక్కలను జనాబా దామాషా పద్ధతిన బీసీలకు రాజ్యాంగబద్ధమైన హక్కులు తగ్గాలని ఒక వైపు దేశవ్యాప్తంగా బీసీలు పోరాడుతుంటే బీసీ కులగనన కనుమరుగు చేసి, బీసీలను తప్పుదారి పట్టించడానికి దేశవ్యాప్తంగా ఉన్న రిజర్వేషన్ వ్యతిరేకులు గత కొన్ని నెలలుగా ఆన్ లైన్ ద్వారా ఇప్పుడు ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఉద్యమాన్ని చేపడుతున్నారని, నాటి మండల్ ఉద్యమంలో రిజర్వేషన్లు వ్యతిరేకించిన వారి వారసులే ఈరోజు సామాజిక రిజర్వేషన్ లు రద్దు చేయాలని రిజర్వేషన్



వర్గాలైన బీసీ ఎస్సీ ఎస్టీ లపై విషం కక్కుతున్నారని ఆయన ఆరోపించారు.జర్వేషన్లను వ్యతిరేకించే వాళ్ళు మొదటగా రాజ్యాంగానికి విరుద్ధంగా అమలవుతున్న ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను రద్దు చేయాలని డిమాండ్ చేయాలని ఆ తర్వాతనే సామాజిక రిజర్వేషన్లపై చర్చ పెట్టాలని కోరారు. రిజర్వేషన్లపై ప్రతిరోజు కుట్రలు చేస్తున్న వారికి ఒకటి సవాల్ చేస్తున్నాశీ, రిజర్వేషన్లు రద్దు కావాలని మేము కూడా కోరుకుంటున్నాం కానీ దేశ సంపదను, దేశంలోని సహజ వనరులను పందికొక్కుల దోస్కతిన్న కార్పొరేట్ దిగ్గజాలు, పెట్టుబడుదారులు, భూస్వాములు మొదలుకొని అందరి ఆస్తి హక్కులను రద్దుచేసి, దేశ సంపదను జాతీయం చేసి జనాభా దామాషా ప్రకారం సమానమైన పంపిణీ చేపట్టిన తర్వాత రిజర్వేషన్లు రద్దు చేసుకోవచ్చని సవాల్ విసిరారు. ఈ కార్యక్రమం లోప్రధాన కార్యదర్శి కుంభాల లక్ష్మణ్ యాదవ్,మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు బాజా లలిత,జిల్లా ఉపాధ్యక్షులు మారోజు మొహనా చారి, సిహెచ్ రాజయ్య, లింగమాచారి, జిల్లా చేపూరి వెంకట్ స్వామి, తెలంగాణ రాష్ట్ర స్వర్ణకార సంఘం జనరల్ సెక్రెటరీ వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షులు ఎల్లయ్య, సిహెచ్ నరసింహులు, నర్సింలు, జి.శ్రీనివాస్, బి నవీన్, జిల్లా ప్రధాన కార్యదర్శి కేశవ అంబేద్కర్ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు కే మల్లన్న,పూసల సంఘం జిల్లా గోలిపల్లి మహేష్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గోశెట్టి సాయి కృష్ణ,చింతల పోషవ్వతదితరులు పాల్గొన్నారు.

# పాలకుల పై డబుల్ బెడ్ రూమ్ ప్రభావం..





**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

గులాబీ ప్రభుత్వంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కాంగ్రెస్ ప్రభుత్వంలో అర్హుల పేరుతో కొందరు అనర్హులకు కేటాయించడం జరిగిందని మందమర్రి పట్టణ గులాబీ పార్టీ నేతలు, జిల్లా బిజెపి పార్టీ నేతలు, కాంగ్రెస్ ప్రభుత్వం పై ఆరోపణలు చేస్తూనే ఉన్నారు. మందమర్రి మండల స్థాయిలో సిబ్బంది ప్రత్యేక ప్రణాళికలతో అర్హులకు ఇళ్లను కేటాయిస్తామని అధికారుల పంచదార పూత మాటలతో అర్హుల జాబితా అంటూ ప్రచురించి అనర్హులకు ఇళ్లను కేటాయించారని సొంత పార్టీ నేతలు సైతం ఆరోపణలు చేయడం విశేషం. కాంగ్రెస్ పార్టీ యువ నేత తన సోదరి అర్హురాలు అంటూ తనకు ఇళ్లు మంజూరులో తీరని అన్యాయం జరిగిందని ఏకంగా మంత్రి వ్యక్తిగత సహాయకుడికి ఫోన్ చేసి వాదించిన నేపథ్యంలో యువ నేతను పోలీస్ స్టేషన్ కు పిలిపించిన తిరు సొంత పార్టీలో దుమారం రేపింది. అద్దె ఇంట్లో నివాసం ఉంటూ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పై ఎన్నో ఆశలతో ఎదురుచూసిన అర్హులకు మండల అధికారులు మొండిచేయి చూపడం పట్ల కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అయిన పుత్రరత్నం పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణల రాజకీయ భవిష్యత్తు వైకుంఠపాళి ఆటల మారింది. గులాబీ ప్రభుత్వంలో అభివృద్ధి పనులు చేసిన ఎన్నికల ప్రణాళికలో భాగంగా దళిత బంధు పథకాన్ని ప్రవేశపెట్టి అత్యధికంగా ధనవంతులకు, రాజకీయ రంగులు పులిమిన వారికి కేటాయించి అప్పటి ఎమ్మెల్యేలు అన్యాయానికి పాల్పడిన తీరుతో ప్రజలు గులాబీ పార్టీని వ్యతిరేకించి ఓటమి రుచి చూపించారు. చెన్నూరు చరిత్రలో తిరుగులేని నాయకుడిగా స్థానం సొంతం చేసుకున్న బాల్కను వద్దని రాజకీయ బాధితుడైన గడ్డం వివేక్ వెంకటస్వామిని ప్రజలు అభిమానించి బ్రహ్మరథం పట్టి అధికారం అందించి వన్ ప్లేస్ వన్ అఫర్ మాదిరిగా అయిన కుమారుడికి సైతం అధికారం అందించారు. గడ్డం సోదరుల పంచవర్ష హామీలు ఇచ్చి హామీలు నెరవేర్చడంలో ఆలస్యం చేస్తున్న ప్రజలు మాట్లాడకుండా మౌనంగా చూస్తుండటం నివురుగప్పిన నిప్పులా కనిపిస్తుంది. అత్యంత నిరుపేదలు అర్హులను కాదని అనర్హులకు కేటాయించడంలో మంత్రి వివేక్ అయిన కుమారుడి జోక్యం లేకపోయినా బీద బిక్కి ప్రజలకు న్యాయం చేయాల్సిన బాధ్యత వారిపై మాత్రమే ఉంది. తండ్రి గుడిసెల వెంకటస్వామి వారసులుగా అధికారంలో ఉన్న నాయకులుగా వాస్తవమైన ఎంక్వయిరీ ద్వారా మార్పులు చేస్తే తప్పా అర్హుల గుండెలు గెలుచుకోలేరు అనేది నగ్న సత్యం.

# ప్రభుత్వం సీపీఎస్‌ని రద్దు చేసి ఓపీఎస్‌ను పునరుద్ధరించాలి

**టిజి ఈ-జేఏసీ రాష్ట్ర**

**కో కన్వీనర్ సకినాల**

**అనిల్ కుమార్**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

ప్రభుత్వం సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను పునరుద్ధరించాలని టీజీఈ జేఏసీ రాష్ట్ర కో కన్వీనర్ చకినాల అనిల్ కుమార్ అన్నారు. మంగళవారం కామారెడ్డి కలెక్టరేట్ ఎదుట ఆందోళన నిర్వహించారు. టీజిఈ జేఏసీ రాష్ట్ర శాఖ మూడు దశల ఉద్యమ ప్రణాళిక ప్రకారం ఇది రెండవ ఉద్యమంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సిపిఎస్ విద్రోహ దినంను నిరసనను టీజీఈజేఏసీ జిల్లా శాఖ అధ్యక్షులు వెంకట రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర జేఏసీ కో కన్వీనర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి సిపిఎస్ మీద ఉద్యోగులతో ఆడుకుంటున్నాయని అన్నారు. సీపీఎస్ ని రద్దు చేసి ఓపీఎస్సీని చేసినప్పుడే ఉద్యోగుల బతుకులలో సంతోషము ఉంటుందని అన్నారు. కేంద్రమే ఓపిఎస్ చట్టం చేసి ఉండి ఉంటే రాష్ట్రాలన్నీ దాన్ని అమలు చేసేవాటివి అలాకాకుండా కేంద్రం తప్పుకొని రాష్ట్రాలకు ఇవ్వడం వల్ల సిపిఎస్ మీద అవగాహన లేని రాష్ట్రాలన్నీ కూడా సిపిఎస్ అనే కూపంలోకి ఉద్యోగులను నెట్టడం జరిగిందన్నారు. ఇప్పుడు దాని పరిణామాలు ఉద్యోగులు అనుభవించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. సిపిఎస్ లో రిటైర్ అయిన ఉద్యోగుల పరిస్థితి చాలా ఘోరంగా ఉందన్నారు. వృద్ధాప్య పెన్షన్ కంటే తక్కువగా వాళ్ళ పెన్షన్ రావడం చాలా దీనమైన స్థితి ఉన్నారన్నారు. 35 సంవత్సరాలు ప్రభుత్వానికి సేవ చేసినటువంటి ఉద్యోగికి వృద్యాప పెన్షన్ తో సమానంగా ఇవ్వడం అనేది చాలా ఘోరమైన విషయమని అన్నారు. ప్రభుత్వం సిపిఎస్ ఉద్యోగులను చిన్నచూపు చూస్తుందని తెలిపారు. ఉద్యోగస్తులందరూ పదో తేదీన జరిగే హైదరాబాదులో మహా ధర్నాకు పెద్ద మొత్తంలో హాజరై ప్రభుత్వానికి కనువిప్పు కలిగించాలన్నారు.ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి జరిగే పోరాటంలో




పాల్గొనాలని కోరారు. ఈ సందర్భంగా జేఏసీ చైర్మన్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ సిపిఎస్ ను రద్దు చేసేంతవరకు అదేవిధంగా ఉద్యోగుల యొక్క పిఆర్సి, 6 డిఏ లను , పెండింగ్ బిల్లులను మంజూరు చేసేంతవరకు పోరాటం ఆపేది లేదని తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా అడిషనల్ కలెక్టర్ విక్టర్ , ఎన్ వై గిరి లు పాల్గొని సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ పెన్షన్ విద్రోహ నిరసన కార్యక్రమంలో పిజిఈ జెఏసి సెక్రెటరీ జనరల్ దేవేందర్, కో చైర్మన్ ఆకుల బాబు, పంపరి ప్రవీణ్ కుమార్, రాజు,లింగం బషీర్, డిప్యూటీ సెక్రెటరీ జనరల్ నాగరాజు,ఎల్లారెడ్డి, సాయి రెడ్డి, చక్రధర్ , కో చైర్మన్ రవీందర్ రెడ్డి, సయ్యద్ ఖలీముద్దీన్ , చిరంజీవి, దేవరాజు,రాజ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలంటూ కలెక్టరేట్లో వినతి పత్రం ఇచ్చిన టీ.జే.ఎ.





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

**సెప్టెంబర్ 1:**

జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించి, వారి సంక్షేమానికి తగిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ (టీ జే ఏ), ఎన్‌యూజే (ఐ) కామారెడ్డి జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు జిల్లా డి ఎం ఎ సి చైర్మన్, మేజిస్ట్రేట్, జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించేందుకు వెళ్లగా, కలెక్టర్ సెలవు పై ఉన్నందున, జిల్లా రెవిన్యూ అధికారి పాండు నాయక్ మరియు అదనపు స్థానిక సంస్థల కలెక్టర్ ఎన్.వై. గిరి కు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా జిల్లా టీ జే ఎ అధ్యక్షుడు సడక్ సునీల్ మాట్లాడుతూ,జిల్లాలో వివిధ పత్రికలు, న్యూస్ ఛానళ్లు, డిజిటల్ మీడియా సంస్థల్లో పనిచేస్తున్న జర్నలిస్టులు ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువస్తున్నారని, జర్నలిస్టులు అనేక సమస ్యలను ఎదుర్కొంటున్నార న్నారు.అర్హులైన జర్నలిస్టులకు మీడియా అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేయాలని, ఇళ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇళ్లలో ప్రాధాన్యత కల్పించాలని కోరారు. జర్నలిస్టులకు ప్రభుత్వం అందిస్తున్న ఆరోగ్య, సంక్షేమ పథకాలు సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టుల పిల్లల విద్యకు సంబంధించి విద్యా సహాయం, ఫీజు రీయింబర్స్‌మెంట్ తదితర పథకాల్లో సహకారం అందించాలని కోరారు.జిల్లా కేంద్రంతో పాటు మండల స్థాయిలో నిర్వహించే ప్రెస్‌మీట్లు, ప్రభుత్వ కార్యక్రమాల సమాచారాన్ని జర్నలిస్టులకు సకాలంలో అందించాలని, విధి నిర్వహణలో ఎదురయ్యే సమస్యలపై సంబంధిత అధికారులకు తగిన సూచనలు జారీ చేయాలని కోరారు.జర్నలిస్టుల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకునేందుకు జిల్లా స్థాయిలో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి పరిష్కార చర్యలు చేపట్టాలని, ప్రతి రెండు నెలలకు ఒకసారి అక్రిడిటేషన్ కమిటీ సమావేశం నిర్వహించి దరఖాస్తు చేసుకున్న అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయాలన్నారు. జర్నలిస్టుల సమస్యలను మానవతా దృక్పథంతో పరిశీలించి, అర్హులైన వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని టీజేఏ, ఎన్ యూ జే (ఐ) జిల్లా కమిటీ కోరిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ యూ జే (ఐ) జాతీయ ఉపాధ్యక్షుడు వి. రాజేంద్రనాథ్, టీ జే ఎ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గోవర్ధన్, టీ జే ఎ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ సీ. హెచ్, ఉపాధ్యక్షులు అమృత్ రావు, వర్కింగ్ సెక్రెటరీ మోహన్, శ్రీనివాస్ రావు, కార్యదర్శి నవీన్, కోశాధికారి సుందర్, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి నక్క సిద్ధి రాములు, టీ జే ఎ సభ్యులు ఫర్వేజ్, రేణుకుమార్, బిక్కనూర్ సాయులు, కమ్మరి నవీన్, కుమ్మరి ఎల్లన్న, రామ్మూర్తి, కడెం భైరయ్య, టీ. సాయులు తో పాటు పలువురు పాత్రికేయులు పాల్గొన్నారు.

# సింగం ఫ్యాషన్ హౌస్ ను వైభవంగా ప్రారంభించిన మున్సిపల్ చైర్పర్సన్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

జిల్లా కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన సింగం ఫ్యాషన్ హౌస్ ప్రారంభోత్సవాన్ని మున్సిపల్ ఛైర్పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ రిబ్బన్ కట్ చేసి షాపును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఛైర్ పర్సన్ మాట్లాడుతూ సింగం ఫ్యాషన్ హౌస్ నిర్వాహకులకు శు భాకాంక్షలు తెలిపారు. స్థానిక ప్రజలకు నాణ్యమైన వస్త్రాలు, ఆధునిక ఫ్యాషన్ ఉత్పత్తులను అందరికీ నచ్చే విధంగా అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమన్నారు. వ్యాపారం విజయవంతంగా కొనసాగుతూ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు అంజాద్, రామ్మోహన్, కాళ్ల గణేష్, కో-ఆప్షన్ సభ్యుడు ముబాషీర్, నాయకులు నాగరాజు, రాములు, వేణు, వ్యాపార నిర్వాహకులు, ప్రజాప్రతినిధులు, కుటుంబ సభ్యులు, స్నేహితులు, స్థానికులు పాల్గొన్నారు.



# బొగ్గు రవాణాను పెంచాలి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి..

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా దేశ వ్యాప్త ప్రభుత్వ బొగ్గు ఉత్పత్తి సంస్థలతో థర్మల్ కేంద్రాలకు బొగ్గు సరఫరా పై ప్రత్యేక సమీక్షను నిర్వహించారు. ఈ వీడియో సమావేశంలో జి.కిషన్ మాట్లాడుతూ దేశంలో 28 థర్మల్ విద్యుత్ కేంద్రాల వద్ద తక్కువ బొగ్గు నిల్వలు ఉన్నాయని, ఈ థర్మల్ విద్యుత్ కేంద్రాలకు బొగ్గు సరఫరా చేసే ప్రభుత్వ సంస్థలు తక్షణమే స్పందించి ఎటువంటి బొగ్గు కొరత లేకుండా బొగ్గు రవాణాను పెంచాలని ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో కోల్ ఇండియా, సింగరేణి సంస్థతో పాటు ఇతర ప్రభుత్వ సంస్థల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సింగరేణి సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి మాట్లాడుతూ సింగరేణి సంస్థ తనతో ఇంధన ఒప్పందం గల థర్మల్ విద్యుత్ కేంద్రాలకు తగినంత బొగ్గును సరఫరా చేస్తుందని, ఇకపై కూడా పెరుగుతున్న విద్యుత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని తగినంత బొగ్గు అందించడానికి కృషి చేస్తామని తెలిపారు. హైదరాబాద్ సింగరేణి భవన్ నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సంస్థ ఛైర్మన్ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతితో పాటు డైరెక్టర్ పర్సనల్ మరియు ఫైనాన్స్ గౌతమ్ పోట్రు ఐఏఎస్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూవ్ మెంట్ బి. వెంకన్న, జనరల్ మేనేజర్ కోఆర్డినేషన్ మరియు మార్కెటింగ్ తాడబోయిన శ్రీనివాస్, కొత్తగూడెం ముఖ్య కార్యాలయం నుంచి సంస్థ డైరెక్టర్ ఆపరేషన్స్ ఎల్.వి. సూర్య నారాయణ, డైరెక్టర్ ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్ కె.వెంకటేశ్వర్లు, డైరెక్టర్ ఈ అండ్ ఎం ఎం.తిరుమల రావు పాల్గొన్నారు.




# పదోన్నతి ఉత్తర్వులు అందజేసిన జీఎం రాధాకృష్ణ..

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి**

: మంచిర్యాల జిల్లా మందమర్రి ఏరియా జి.ఎం కార్యాలయంలో ఉద్యోగులకు క్యాడర్ స్కీమ్ ప్రమోషన్ల ఉత్తర్వులు జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా జీఎం రాధాకృష్ణ మాట్లాడుతూ పదోన్నతి పొందిన ఉద్యోగులకు ముందుగా శుభాకాంక్షలు తెలిపారు. ఉద్యోగులు క్రమశిక్షణతో ఉద్యోగ ధర్మాన్ని పాటిస్తూ సంస్థ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. అధికారి, ఉద్యోగి ఎవరైనాసరే తమ వృత్తిని బాధ్యతగా సక్రమంగా నిర్వహిస్తే దేశ సేవ చేసినవారు అవుతారని స్పష్టం చేశారు. భవిష్యత్తులో ఉద్యోగులు ఉన్నతమైన పదోన్నతలు మరెన్నో సాధించాలని ఆకాంక్షించారు. పోతు రమ్యసుధా, ఆకునూరి సంపత్, ఎస్.కె. తాజుద్దీన్, సి.హెచ్.వెంకట కృష్ణంరాజు, సిరికొండ సీతమ్మ, ఆరుట్ల రమేష్ పత్రాలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో డి.జి.ఎమ్ పర్సనల్ సి.హెచ్. అశోక్, ఏ.జి.ఎమ్ ఆర్.వి.ఎస్.ఆర్.కె. ప్రసాద్, డి.జి.ఎం సర్వే భూక్యా దేశాయ్, సీనియర్ పి.ఓ సురేందర్, ఆఫీస్ సూపరింటెండెంట్ పర్సనల్ రాయలింగు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతినెలా 150కు పైగా మొబైల్ ఫోన్ల రికవరీ

**ఈ ఏడాది ఇప్పటివరకు ?1.81 కోట్ల విలువైన 1133 ఫోన్లు స్వాధీనం**




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర మొబైల్ ఫోన్ పోయిందని లేదా చోరీకి గురైందని ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, సిఈఐఆర్ పోర్టల్ ద్వారా పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను సులభంగా తిరిగి పొందవచ్చని కామారెడ్డి జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర భరోసా ఇచ్చారు. ప్రస్తుత డిజిటల్ కాలంలో మొబైల్ ఫోన్ అనేది కేవలం సమాచార సాధనం మాత్రమే కాకుండా బ్యాంకింగ్ వివరాలు, వ్యక్తిగత ఫోటోలు, కీలకమైన డేటాను కలిగి ఉండే అత్యంత ముఖ్యమైన పరికరమని ఆయన పేర్కొన్నారు. ఫోన్ పోగొట్టుకోవడం వల్ల వ్యక్తిగత భద్రతకు, గోప్యతకు ముప్పు వాటిల్లే అవకాశం ఉన్నందున, జిల్లా పోలీసు యంత్రాంగం మొబైల్ ఫోన్ల రికవరీపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తోందని వివరించారు.బాధితులకు త్వరితగతిన న్యాయం చేయాలనే లక్ష్యంతో ఇన్‌స్పెక్టర్ సంపత్ పర్యవేక్షణలో, ఆర్ఎస్ఐ బాలరాజు మరియు ఐదుగురు కానిస్టేబుళ్లతో కూడిన ప్రత్యేక సాంకేతిక బృందాన్ని ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు. ఈ బృందం అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి ప్రతి నెల సగటున 150 కు పైగా మొబైల్ ఫోన్లను రికవరీ చేస్తూ బాధితుల్లో నమ్మకాన్ని పెంపొందిస్తోందని కొనియాడారు. జిల్లాలో రికవరీల గణాంకాలను వెల్లడిస్తూ.. ఇటీవల నిర్వహించిన ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా గత 20 రోజుల్లోనే ?23 లక్షల విలువైన 139 మొబైల్ ఫోన్లను రికవరీ చేశామని, అలాగే ఈ ఏడాది ఇప్పటివరకు సుమారు ?1.81 కోట్ల విలువైన 1133 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. గత ఏడాది కూడా సుమారు ?3 కోట్ల విలువైన 1,834 మొబైల్ ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందజేశామని గుర్తుచేశారు. సీఈఐఆర్ పోర్టల్ అందుబాటులోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు కామారెడ్డి జిల్లాలో మొత్తం 5414 మొబైల్ ఫోన్లను ట్రాక్ చేసి, గుర్తించి సుమారు ?8.66 కోట్ల విలువైన ఫోన్లను బాధితులకు విజయవంతంగా అప్పగించడం జరిగిందని ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా మొబైల్ రికవరీలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ప్రత్యేక బృందాన్ని ఆయన అభినందించారు.మొబైల్ ఫోన్ పోయిన వెంటనే ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించాలని, కాలయాపన చేయకుండా వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో పాటు, దుర్వినియోగం కాకుండా సిమ్ కార్డును బ్లాక్ చేయాలని సూచించారు. అనంతరం సీఈఐఆర్ పోర్టల్‌లో ఫోన్ ఐఎంఈఐ నంబర్‌ను బ్లాక్ చేయాలని కోరారు. పోయిన మొబైల్ ఫోన్ల ద్వారా సైబర్ మోసాలు జరిగే అవకాశం ఉన్నందున, గుర్తుతెలియని లింకులు, అనుమానాస్పద కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.రికవరీ అయిన మొబైల్ ఫోన్లను పొందేందుకు బాధితులు తమ వద్ద ఉన్న సంబంధిత ధ్రువపత్రాలతో జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆర్ఎస్ఐ బాలరాజు (ఫోన్: 8712686114) ని సంప్రదించి తమ మొబైల్ ఫోన్లను పొందవచ్చని తెలిపారు.

# ఆటో డ్రైవర్లు బాధ్యతగా వాహనాలు నడపాలి







**ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ రోడ్డు భద్రతకు సహకరించాలి**

**కామారెడ్డి డీఎస్పీ మధుసూదన్**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటిస్తూ, ప్రయాణికుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని కామారెడ్డి డీఎస్పీ మధుసూదన్ సూచించారు.జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు భద్రత మరియు సైబర్ నేరాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పట్టణ సీఐ నరహరి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి డీఎస్పీ మధుసూదన్ ముఖ్య అతిథిగా హాజరై ఆటో డ్రైవర్లకు పలు సూచనలు చేశారు.

ఆటో డ్రైవర్లు వాహనాలకు తప్పనిసరిగా చెల్లుబాటు అయ్యే ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని, డ్రైవింగ్ సమయంలో అప్రమత్తంగా వ్యవహరించాలని డీఎస్పీ సూచించారు. ప్రయాణికుల భద్రతతో పాటు తమ భద్రతను కూడా దృష్టిలో ఉంచుకుని వాహనాలు నడపాలని తెలిపారు.కామారెడ్డి పట్టణ ట్రాఫిక్ ఎస్సై చంద్రశేఖర్ గౌడ్ మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు తప్పనిసరిగా యూనిఫాం ధరించాలని, ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించాలని సూచించారు. రాంగ్ రూట్‌లో ప్రయాణించడం, డ్రైవింగ్ సమయంలో సెల్‌ఫోన్ ఉపయోగించడం, మద్యం సేవించి వాహనం నడపడం వంటి చర్యలకు పాల్పడవద్దని హెచ్చరించారు. అలాగే ఆటోల్లో ఓవర్‌లోడ్ చేయకూడదని, ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చే బాధ్యత ప్రతి డ్రైవర్‌పై ఉందని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.సైబర్ క్రైమ్ ఎస్సై నరేష్, రామంచ తిరుపతి కళాబృందం సభ్యులు ఆటో డ్రైవర్లకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. గుర్తుతెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, లింకులు, మోసపూరిత సందేశాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనుమానాస్పద లింకులపై క్లిక్ చేయకుండా, వ్యక్తిగత లేదా బ్యాంకింగ్ వివరాలను ఎవరికీ తెలియజేయవద్దని తెలిపారు.ప్రజలకు లేదా వాహనదారులకు సంబంధించిన ఏదైనా ముఖ్యమైన సమాచారం తెలిసినప్పుడు వెంటనే పోలీసులకు తెలియజేసి సహకరించాలని పోలీసులు కోరారు.ఈ అవగాహన కార్యక్రమంలో ఆటో డ్రైవర్ యూనియన్ సభ్యులు, పెద్ద సంఖ్యలో ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ రోడ్డు భద్రతకు, కామారెడ్డి పోలీసులకు పూర్తి సహకారం అందిస్తామని ఆటో డ్రైవర్లు తెలిపారు.



# ఆక్స్‌ఫర్డ్ బెస్ట్ టీచర్ అవార్డుకు పారమిత ఉపాధ్యాయుడు

**నీలగిరి వార్త**

నగరంలోని పద్మనగర్ పారమిత హెరిటేజ్ స్కూల్ సీనియర్ గణిత ఉపాధ్యాయుడు, ప్రాజెక్ట్ హెడ్ లలిత్ మోహన్ సాహు ప్రతిష్టాత్మక ఆక్స్‌ఫర్డ్ ఇండియాస్ బెస్ట్ టీచర్స్ అవార్డ్స్--2026లో గణితశాస్త్ర విభాగం జాతీయ ఫైనలిస్ట్‌గా ఎంపికయ్యారు. దేశవ్యాప్తంగా వచ్చిన వేలాది దరఖాస్తుల్లో టాప్--10 ఉపాధ్యాయుల్లో ఒకరిగా నిలిచి, తెలంగాణ నుంచి ఈ విభాగంలో జాతీయ ఫైనల్స్‌కు ఎంపికైన ఏకైక ఉపాధ్యాయుడిగా గుర్తింపు పొందారు. సెప్టెంబర్ 4న ఢిల్లీ--ఎన్‌సీఆర్‌లోని శివ్ నాదర్ విశ్వవిద్యాలయంలో జరిగే జాతీయ ఫైనల్స్‌లో ఆయన తన వినూత్న బోధనా విధానం 'రిథమిక్ స్టెమ్'ను ప్రదర్శించనున్నారు. గణితం, విజ్ఞానశాస్త్రం, సంగీతాన్ని సమన్వయం చేస్తూ క్లిష్ట అంశాలను సులభంగా బోధిస్తున్న ఆయన సేవలను పారమిత విద్యాసంస్థల చైర్మన్ డా. ఇ. ప్రసాదరావుతో పాటు డైరెక్టర్లు, ప్రధానోపాధ్యాయులు అభినందించారు.

## ఎర్రబెల్లి ప్రదీప్ రావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన.

### ఉచిత కంటి వైద్య శిబిరం లో శిబిరానికి వచ్చిన రోగులకు సహకారాన్ని అందించిన. బిజెపి నాయకులు కర్నె రవీందర్.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

సోమవారం నగరంలోని అండర్ రైల్వే గేట్ ప్రాంతంలోని రాజశ్రీ గార్డెన్స్ లో బిజెపి రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు ఆధ్వర్యంలో ఎర్రబెల్లి ప్రదీప్ రావు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో సుమారుగా 1500 మంది పేద మధ్యతరగతి ప్రజలు పాల్గొన్నారు. వీరిలో 1000 మందికి పైగా కంటి అద్దాలు ట్రస్టు ద్వారా ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీలో ప్రెసిడెంట్ బిజెపి జిల్లా నాయకులు కర్ణ రవీందర్ పాల్గొని వృద్ధ రోగులకు తన వంతు సహకారాన్ని అందించారు.




## కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనలో భాగంగా.

**వరంగల్ చౌరస్తాలో నిరుపేదలకు ఉల్లిగడ్డలు పంపిణీ చేసిన.**

### గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ చౌరస్తాలో సి.ఎం రేవంత్ రెడ్డి 1,000 రోజుల పాలన సందర్భంగా గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ అధ్యక్షులు రాజనాల శ్రీహరి ఆధ్వర్యంలో 1000 కిలోల ఉల్లిగడ్డలు పేదలకు పంపిణీ చేసినారు. ఎక్కువ మంది రావడంతో చౌరస్తా కిక్కిరిసి పోవడంతో ట్రాఫిక్ అంతరాయం కలిగింది ట్రాఫిక్ పోలీసుల ఉంచి లైన్ క్లియర్ చేశారు. సీఎం నాయకత్వం వర్ధిల్లాలి అంటూ స్లోగాన్ ఇచ్చినారు గంట వరకు చౌరస్తాలో జనంతో ట్రాఫిక్ అంతరాయం అయింది అనంతరం రాజీనామా శ్రీహరి వీడియోతో మాట్లాడుతూ ఉచిత బస్సు ప్రయాణం1,000 కోట్లు 53 లక్షల కుటుంబాలకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్,43 లక్షల కుటుంబాలకు గ్యాస్ సిలిండర్లు మహిళా సంఘాలకు 60,487 కోట్లు భారీ రుణాలు ఆర్థిక సాయం మహిళా సంఘాలకు 1,900 కోట్లు వడ్డీ రాయితీ ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి మహిళలకు 5 లక్షల ఆర్థిక సహాయం అందించారు ఈ కార్యక్రమంలో రాజనాల శ్రీ హరి తో పాటు పోలిపాక ప్రసాద్ డిసిసి కార్యదర్శి మధు అంకిత్ రాజేందర్ కోటేశ్వర్ ప్రభాకర్ విజయ సుందర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి జన్మదిన వేడుకలు.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి జన్మదిన వేడుకలు నియోజకవర్గంలోని అన్ని మండలాలు, డివిజన్ల పరిధిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి ఎమ్మెల్యే ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో ఉండాలని కోరారు. అనంతరం పలుచోట్ల బైక్ ర్యాలీలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించి, కేక్ కట్ చేసి ఎమ్మెల్యే గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. రాబోయే రోజుల్లో కూడా ప్రజాసేవలో మరింత విజయవంతంగా ముందుకు సాగాలని, పరకాల నియోజకవర్గ అభివృద్ధికి మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు.




# పేద ప్రజలకు మెరుగైన కంటి వైద్యం అందించడమే లక్ష్యం.





### ఎర్రబెల్లి ప్రదీప్ రావు.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని ఇసుక అడ్డ పోర్ట్ రోడ్ ప్రాంతంలోని రాజశ్రీ గార్డెన్స్ నందు ఎర్రబెల్లి ప్రదీప్ రావు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఎర్రబెల్లి వినీత్ రావు ఆధ్వర్యంలో శంకర్ కంటి హాస్పిటల్ వారి సహకారంతో నిర్వహించిన మహా ఉచిత కంటి వైద్య శిబిరానికి స్థానిక ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఈ శిబిరంలో సుమారు 1500 మంది పేద, మధ్యతరగతి ప్రజలు పాల్గొని కంటి పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకులు, వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ శ్రీ ఎర్రబెల్లి ప్రదీప్ రావు మ్లాడుతూ ఈరోజు నిర్వహించినటువంటి ఈ యొక్క కంటి శిబిరాన్ని సుమారు 1500 మంది పేద మరియు మధ్యతరగతి ప్రజలకు పాల్గొని 1000 మందికి పైగా కంటి అద్దాలు అందించి, 100 మందిని కంటి రెటీనా మరియు ఇతర సర్జరీలకై హైదరాబాద్కు తరలించడం జరిగినది, ఇది 2వ విడత, మొదటి విడత మొదటి విడత వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని కాశిబుగ్గ నందు నిర్వహించగా 2000 మంది ఆపరేషన్ కై 200 ల మంది పాల్గొని విజయవంతం చేశారు, ఈ యొక్క 2వ విడత కూడా విజయవంతంగా కొనసాగడం జరిగింది, మా ట్రస్ట్ యొక్క ముఖ్య ఉద్దేశం పేద మధ్యతరగతి ప్రజలకు నాణ్యమైన వైద్యం అందుబాటులోకి తీసుకురావాలనే సంకల్పం ద్వారా సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. కంటి సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ప్రతి ఒక్కరూ ఎప్పటికప్పుడు కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ముఖ్యంగా ఆర్థిక ఇబ్బందుల కారణంగా వైద్య పరీక్షలు చేయించుకోలేని పేద ప్రజలకు ఉచితంగా కంటి పరీక్షలు, అవసరమైన వారికి అద్దాలు, తదుపరి చికిత్సపై వైద్యుల సూచనలు అందించడం ఎంతో సంతృప్తినిచ్చిందన్నారు. ఈ మహా ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన చూపిన వరంగల్ తూర్పు నియోజకవర్గ ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సేవే లక్ష్యంగా ఆరోగ్యమే మహాభాగ్యంగా.. భవిష్యత్తులో కూడా మరిన్ని ఉచిత వైద్య సేవా కార్యక్రమాలను నిర్వహించి పేద ప్రజలకు అండగా నిలుస్తామని ఎర్రబెల్లి ప్రదీప్ రావు తెలిపారు. ఈ యొక్క శిబిరానికి సహకరించిన శంకర్ కంటి ఆసుపత్రి సిబ్బందికి క్రీడో లైఫ్ సైన్స్ డైరెక్టర్ ఆలూరు వంశీకృష్ణ కి ట్రస్ట్ చైర్మన్ ఎర్రబెల్లి వినీత్ రావు ధన్యవాదములు తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాజీ మేయర్ తక్కెళ్ళపల్లి రాజేశ్వరరావు గారు, మాజీ శాసనసభ్యులు కొండేటి శ్రీధర్, మాజీ జిల్లా అధ్యక్షులు రావు పద్మ, ఎడ్ల అశోక్ రెడ్డి బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి వన్నాల వెంకటరమణ, పరకాల నియోజకవర్గం కంటెస్టడ్ అభ్యర్థి డాక్టర్ కాళీ ప్రసాద్, నర్సంపేట నియోజకవర్గం కంటెస్టెంట్ అభ్యర్థి పుల్లారావు, భారతీయ జనతా పార్టీ కార్పొరేటర్లు దాస్యం అభినవ్ భాస్కర్, గుజ్జుల వసంత మహేందర్, స్థానిక కార్యక్రమ నిర్వాహకులు మందా శ్రీనివాస్, కందిమల్ల మహేష్ సీనియర్ నాయకులు మల్లాడి తిరుపతిరెడ్డి, బాకం హరిశంకర్, బన్న ప్రభాకర్, రాణా ప్రతాప్ రెడ్డి, సముద్రాల పరమేశ్వర్, బైరి మురళీకృష్ణ, పూజారి అజయ్ గౌడ్, కోమాకుల నాగరాజు, బైరి నాగరాజు, కనుకుంట్ల రంజిత్, గోకె వెంకటేష్, ఆకుతోట రాజు, బోరిగం నాగరాజు, తాళ్లపల్లి అర్జున్, రఫీ, విప్ప సుధాకర్, పాలకుర్తి శేఖర్, కట్కూరి రాజేష్, సుధీర్, సాయి, కుమార్ మరియు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, ఎర్రబెల్లి ప్రదీప్ రావు గారి అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# రైల్వే గేట్ వై ఆకార బ్రిడ్జిపై ఏర్పడిన గుంతలను పూడ్చాలి.

### ఆర్ఓబి పరిరక్షణ సమితి కన్వీనర్ మాజీ కార్పొరేటర్ మరుపల్ల రవి.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



రైల్వే గేట్ వై ఆకారపు బ్రిడ్జిపై ఏర్పడిన గుంతలను పూడ్చాలని ఫ్లై ఓవర్ బ్రిడ్జిపై కాలి నడకన వెళ్ళు ప్రజలకు మెట్ల దారి ని ప్రభుత్వం వెంటనే నిర్మించాలని ఆర్ఓబి పరిరక్షణ సమితి కన్వీనర్ 40 వ డివిజన్ మాజీ కార్పొరేటర్ మరుపల్ల రవి డిమాండ్ చేసినారు మంగళవారం రోజున వై ఆకారపు బ్రిడ్జిపై కొన్నిచోట్ల గుంతలుగా ఏర్పడి ఇనుప చువ్వలు తేలినందున వాహనదారులు ప్రజలు ప్రమాదానికి గురవుతున్నారని ఆర్వోబి పరిరక్షణ సమితి కన్వీనర్ మాజీ కార్పొరేటర్ మరుపల్ల రవి ఆధ్వర్యంలో ఇనుప చు వ్వలు తేలినచోట్ల గుంతలు ఏర్పడిన చోట్ల పూలు చల్లి నిరసన వ్యక్తం చేసినారు మరుపల్ల రవి మాట్లాడుతూ ఎన్నో పోరాటాల ఫలితంగా ఏర్పడిన వై ఆకారపు బ్రిడ్జి నేడు వర్ష ప్రభావం వలన కొన్నిచోట్ల గుంతలు ఏర్పడి ఇనుప చువ్వలు పైకి తేలి ఉండడం వలన ప్రజలు ప్రమాదానికి గురవుతున్నారని ఎన్నో రోజుల నుండి ఏర్పడిన గుంతలను సంబంధిత అధికారులు చొరవ చూపకపోవడం అధికారుల నిర్లక్ష్యం మూలంగా ఎంతోమంది వాహనదారులు ప్రజలు ప్రమాదాల గురి అవుతున్నారు వై ఆకారపు బ్రిడ్జిపై పాదాచారు లు రైల్వే ట్రాక్ దాటాలంటే కొన్ని కిలోమీటర్ల దూరం వెళ్లవలసి వస్తుందని రైల్వే ట్రాక్ ఇరువైపుల మెట్ల దారిని నిర్మించాలని గతంలో దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదకి వినతిపత్రం ఇచ్చి ఆరు మాసాలు కావస్తున్న కార్యరూపం దాల్చలేదన్నారు ఇప్పటికైనా మంత్రి కొండ సురేఖ జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులు చొరవ చూపి రాబోవు రోజులలో గుంతలు ఏర్పడకుండా పక్కా ప్రణాళికతో నిర్మాణం చేపట్టాలని మెట్ల దారిని నిర్మించాలని లేనిచో ప్రజా ఉద్యమం చేపడతామని హెచ్చరించినారు పూలు చల్లి నిరసన కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు వనం కుమార్ మరుపల్ల గౌతమ్ పోలేపాక రాజన్ బాబు బొల్లం సంజీవ్ కళ్యాణపు వెంకటేశ్వర్లు గోనె మధు గడ్డం రమేష్ కుండే సదానందం కందగట్ల వినయ్ యాకూబ్ పాషా దేవర శివ దేవర రాజు ఎమ్మె జనార్ధన్ గొడిశాల మహేష్ ఆకుతోట రాకేష్ లు ఉన్నారు.

# ట్రేడ్ లైసెన్స్ వసూళ్ల లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు.

### బల్దియా కమిషనర్ టి. వెంకన్న.

### శానిటేషన్ అధికారులతో శానిటేషన్ పురోగతి పై సమీక్ష..

### శానిటేషన్ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలన్న కమిషనర్.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



ట్రేడ్ లైసెన్స్ వసూళ్ల లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని బల్దియా కమిషనర్ టి. వెంకన్న శానిటేషన్ అధికారులను ఆదేశించారు. శానిటేషన్ సంబంధ అంశాల పురోగతి పై శానిటరీ సూపర్ వైజర్ లు, శానిటేషన్ ఇన్స్పెక్టర్ లతో క్యాంప్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన సమావేశం లో కమిషనర్ పాల్గొని సమర్థవంతం గా చేపట్టుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ శానిటేషన్ వ్యవస్థను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని ఇందుకోసం శానిటరీ సూపర్ వైజర్ లు, శానిటేషన్ ఇన్స్పెక్టర్ లు ప్రతి రోజు క్షేత్ర స్థాయిలో నిర్విరామ గా విధులు చేపట్టాలని నగరం లోని ప్రధాన రహదారుల వెంట గల డివైడర్ ల పక్కన పేరుకు పోయిన మట్టి చెత్తా చెదారం ను ఎప్పటికప్పుడు తొలగించాలని నగర సుందరీకరణ కు పాటు పడాలని, స్వీపింగ్ యంత్రాలు వారికి కేటాయించిన ప్రాంతాల్లో క్లీనింగ్ ప్రక్రియ జరిగేలా శానిటేషన్ అధికారులు పర్యవేక్షణ చేయాలని, నిబంధనల మేరకు ట్రేడ్ లైసెన్స్ వసూళ్ల చేపట్టాలని అన్ని అసెస్మెంట్ లను గుర్తించి ఆయా ప్రాపర్టీలకు చెందిన ప్లింత్ ఏరియా ప్రకారం సవరించి వసూళ్లు జరిగేలా చూడాలని కమర్షియల్ ఎస్టాబ్లిష్మెంట్ కు సంబంధించి యూజర్ ఛార్జీల అంచనాలు తయారు చేసి వసూళ్లు చేపట్టాలని శానిటేషన్ పురోగతిని మరో 15 రోజుల తర్వాత సమీక్షించడం జరుగుతుందని అప్పటిలోగా శానిటేషన్ అంశం లో పురోగతి కనిపించాలని లేకుంటే చర్యలు తప్పవని కమిషనర్ అన్నారు. ఈ సమీక్ష సమావేశం లో ముఖ్య ఆరోగ్యాధికారి డా. రాజారెడ్డి, ఆరోగ్యాధికారి డా. రాజేష్ శానిటరీ సూపర్ వైజర్ లు భాస్కర్ నరేందర్ గోల్కొండ శ్రీను శానిటరీ ఇన్స్పెక్టర్ లు తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ రేషన్ కార్డుతో అనేక సంక్షేమ పథకాల ప్రయోజనాలు .

**నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న.**

**వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య .**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

హసన్‌పర్తి మండలంలో నిర్వహించిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజుతో కలిసి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య మాట్లాడుతూ గత పదేళ్లలో కొత్త రేషన్ కార్డులు, కొత్త పెన్షన్ల కోసం ప్రజలు ఎదురుచూశారని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం అర్హులైన వారికి కొత్త రేషన్ కార్డులు, పెన్షన్లు, ఇందిరమ్మ ఇళ్లు, సన్నబియ్యం తదితర సంక్షేమ కార్యక్రమాలు అందుతున్నాయని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి దాదాపు 1000 రోజులు పూర్తవుతున్న సందర్భంగా రాష్ట్రంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డా. కడియం కావ్య కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. చిన్నారులకు ప్రోగ్రెస్ రిపోర్ట్ కార్డు ఇచ్చినట్లే.. కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలనలో సాధించిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరించాలని సూచించారు.గతంలో రేషన్ కార్డు ప్రధానంగా ఆసుపత్రుల్లో ఆరోగ్య సేవలకు ఉపయోగపడేదని, ప్రస్తుతం అందిస్తున్న స్మార్ట్ రేషన్ కార్డుతో అనేక ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు పొందే అవకాశం కలుగుతోందని డా. కడియం కావ్య వివరించారు. 'వన్ కార్డు--మెనీ స్కీమ్స్' విధానంలో ఆరోగ్య సేవలు, రుణాలు, సన్నబియ్యం, విద్య, ఇతర ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలను అర్హులైన కుటుంబాలు పొందవచ్చన్నారు. ప్రతి లబ్ధిదారుడు స్మార్ట్ రేషన్ కార్డును సద్వినియోగం చేసుకోవాలని కోరారు.పేదలకు ఇళ్ల మంజూరు, ఇతర సంక్షేమ పథకాల విషయంలో ఎవరైనా డబ్బులు అడిగినా, మోసాలకు పాల్పడినా వెంటనే ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు దృష్టికి తీసుకురావాలని ఎంపీ సూచించారు. ఇటీవల నిర్వహించిన సమీక్ష సమావేశంలో వర్ధన్నపేట నియోజకవర్గంలో ఇళ్ల మంజూరు విషయంలో ఎలాంటి అక్రమ వసూళ్లు జరగలేదని అధికారులు స్పష్టం చేశారని తెలిపారు.వర్ధన్నపేట ఎస్సీ నియోజకవర్గం కావడంతో పేదలు అధికంగా ఉన్నారని, అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ



పథకాలు అందేలా ఎమ్మెల్యే నాగరాజు ప్రత్యేకంగా కృషి చేస్తున్నారని చెప్పారు.పేద కుటుంబాల నుంచి వచ్చిన ప్రజాప్రతినిధులకే పేదల కష్టాలు, సమస్యలు మరింతగా అర్థమవుతాయని డా. కడియం కావ్య అన్నారు. ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు ప్రతి సమీక్ష సమావేశానికి పూర్తి సమాచారంతో హాజరవుతూ నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని తెలిపారు. హైదరాబాద్‌లో మంత్రులు, ఉన్నతాధికారులను కలుస్తూ నియోజకవర్గానికి అవసరమైన నిధులు, సంక్షేమ పథకాలను తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తు న్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆత్మకూర్ మార్కెట్ వైస్ చైర్మన్ శ తిరుపతి, వంగపహాడ్ ్రూాజూ చైర్మన్ రాకేష్ గౌడ్, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు రాకేష్ రెడ్డి, సీతానగరం సర్పంచ్ సునీత, అశ్వరావు పల్లి సర్పంచ్ ప్రభాకర్ గౌడ్, సిద్ధాపూర్ సర్పంచ్ హరీష్, బైరాన్‌పల్లి సర్పంచ్ సురేందర్, కొత్తపల్లి సర్పంచ్ సాంబయ్య, వీ=ూ, వూణూ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అశోక్ కుమార్, 1వ డివిజన్ అధ్యక్షుడు చిత్ర రాము, 2వ డివిజన్ అధ్యక్షుడు పుట్టా తిరుపతి, 55వ డివిజన్ అధ్యక్షుడు గడ్డం అరుణ్ తో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# వరంగల్ పట్టణ ప్రజలకు ట్రాఫిక్ పోలీసుల విజ్ఞప్తి.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.




హన్మకొండ పట్టణంలోని హంటర్ రోడ్డులో అదాల జంక్షన్ నుండి నీలిమ జంక్షన్ వరకు గల ప్రాంతంలో అనేక పాఠశాలలు కళాశాలలు ఉన్నాయి. ప్రతిరోజూ పెద్ద సంఖ్యలో విద్యార్థులు ఈ మార్గంలో ప్రయాణిస్తున్న నేపథ్యంలో వారి సురక్షిత ప్రయాణాన్ని దృష్టిలో ఉంచుకొని, అలాగే ఈ ప్రాంతంలో తరచూ జరుగుతున్న రోడ్డు ప్రమాదాలు ట్రాఫిక్ రద్దీని నివారించేందుకు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టారు.ఈ మేరకు వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపీఎస్ , పట్టణ మున్సిపల్ కమిషనర్ వెంకన్న , అలాగే ఆర్ అండ్ బి శాఖ అధికారులు సంబంధిత ప్రాంతాన్ని పరిశీలించారు.పరిశీలన అనంతరం, ట్రాఫిక్ నిర్వహణను మెరుగుపరచడం రోడ్డు ప్రమాదాలను నివారించడం కోసం న్యూ సైన్స్ కాలేజ్‌కు కొంత దూరం తర్వాత ఉన్న మీడియన్ కటింగ్‌ను ఈ నెల 4వ తారీఖు నుండి తాత్కాలికంగా, ప్రయోగాత్మక ప్రాతిపదికన మూసివేయడం జరుగుతుంది.కావున,ట్రై ప్రజలు మరియు వాహనదారులు ఈ మార్పును గమనించి ట్రాఫిక్ పోలీసు అధికారులకు సహకరించాలని విజ్ఞప్తి చేయడమైనది.ప్రజలందరూ ఎల్లప్పుడూ ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటిస్తూ, రోడ్డు భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని వరంగల్ ట్రాఫిక్ పోలీసు శాఖ విజ్ఞప్తి చేస్తోంది.

## ఈ నెల 4న డబ్ల్యూజేఐ విస్తృత స్థాయి సమావేశం

**సభ్యత్వాల నమోదు, జర్నలిస్టుల సమస్యలపై చర్చ**

ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి సెప్టెంబర్ 1 :

ఈ నెల 4న 'వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా' (డబ్ల్యూజేఐ) ఖమ్మం జిల్లా విస్తృత స్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు యూనియన్ జిల్లా కన్వీనర్ గంటెల ఆనంద్ తెలిపారు. ఖమ్మంలోని ఎన్.ఎస్.పి రామాలయం ఫంక్షన్ హాల్లో ఉదయం 10.30 గంటలకు ఈ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కొత్తగా సంఘంలో చేరిన సభ్యుల నుండి అంగీకార పత్రాలను స్వీకరించడంతో పాటు జర్నలిస్టుల సమస్యలపై చర్చించడం జరుగుతుందన్నారు. కొత్తగా డబ్ల్యూజేఐలో చేరాలని భావిస్తున్న జర్నలిస్టులందరినీ ఈ సమావేశానికి ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. డబ్ల్యూజేఐ దేశంలోని 16 రాష్ట్రాల్లో బలమైన సంఘంగా జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం పోరాడుతుందన్నారు. ఇది జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం మరియు వృత్తి పరమైన గౌరవం కోసం పని చేస్తుందని పేర్కొన్నారు. ప్రపంచంలోనే (దేశంలో మొదటిది) రెండో అతి పెద్ద కార్మిక సంఘమైన భారతీయ మజ్దూర్ సంఘ్ (బి.ఎం.ఎస్) కు అనుబంధంగా పని చేస్తున్న ఈ సంఘం, జర్నలిజంలో జాతీయ ధృక్పదాన్ని, ప్రజాస్వామ్య విలువలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని ఆనంద్ తెలిపారు.

WJi
WORKING JOURNALISTS OF INDIA
AFFILIATED WITH BMS(BHARATIYA MAZDOOR SANGH)
KHAMMAM DISTRICT

# 1000 రోజుల్లో తెలంగాణ ప్రగతికి కొత్త బాట.

**సంక్షేమం, అభివృద్ధితో ప్రజల గుండెల్లో కాంగ్రెస్.**

**రైతు, మహిళ, పేద, యువత సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం.**

**వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజుల ప్రజాపాలనను విజయవంతంగా పూర్తి చేసుకుందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. హనుమకొండలోని డీసీసీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ ఈ 1000 రోజుల్లో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాల్సిన బాధ్యత కాంగ్రెస్ శ్రేణులపై ఉందన్నారు.రైతే రాజు.. రైతు సంక్షేమమే ధ్యేయంకాంగ్రెస్ ప్రభుత్వం గత 32 నెలల్లో రైతుల కోసం రూ.1.68 లక్షల కోట్లు ఖర్చు చేసిందని తెలిపారు. హామీ మేరకు రూ.2 లక్షల వరకు పంట రుణాలను మాఫీ చేసి 25 లక్షల రైతు కుటుంబాలకు రుణవిముక్తి కల్పించామని చెప్పారు. రైతు భరోసా కింద రూ.36 వేల కోట్లు విడుదల చేయగా, కేవలం 9 రోజుల్లోనే రూ.9 వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశామని పేర్కొన్నారు. సన్నబియ్యం సాగును ప్రోత్సహించేందుకు క్వింటాలుకు రూ.500 బోనస్‌తో పాటు ఉచిత విద్యుత్, రైతు బీమా పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు.యాసంగి సీజన్‌లో 81 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించి, ధాన్యం ఉత్పత్తిలో పంజాబ్‌ను అధిగమించి తెలంగాణ దేశంలోనే అగ్రస్థానంలో నిలిచిందన్నారు .మహిళలకు ఆర్థిక భరోసామహిళా సాధికారతకు కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని కావ్య అన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణ సౌకర్యం కల్పించడంతో ఇప్పటివరకు రూ.11 వేల కోట్ల ప్రయాణ వ్యయం ఆదా అయిందన్నారు. గృహజ్యోతి ద్వారా 53 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్ సిలిండర్ పథకం ద్వారా 43 లక్షల మంది మహిళలకు లబ్ధి చేకూరిందని తెలిపారు.మహిళా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు 4.50 లక్షల స్వయం సహాయక సంఘాలకు బ్యాంక్ లింకేజీ ద్వారా రూ.60 వేల కోట్ల రుణాలు అందించామని చెప్పారు. మహిళా సంఘాలకు సోలార్ పవర్ ప్లాంట్లు, పెట్రోల్ బంకులు, ఆర్టీసీ బస్సుల నిర్వహణ వంటి అవకాశాలను కల్పిస్తున్నామని వివరించారు.పేదలకు సంక్షేమం.. సామాజిక న్యాయానికి పెద్దపీట15 లక్షలకు పైగా కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేసి మొత్తం 3.38 కోట్ల మందికి పీడీఎస్ ద్వారా లబ్ధి అందిస్తున్నామని తెలిపారు. 43 లక్షల మందికి పైగా వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు పెన్షన్లు అందిస్తున్నామని, మరో 2.25 లక్షల మందికి కొత్తగా పెన్షన్లు మంజూరు చేశామని చెప్పారు.ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా తొలి విడతలో 4.50 లక్షల ఇళ్ల నిర్మాణం చేపట్టి, ఒక్కో కుటుంబానికి రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తున్నామని తెలిపారు. హైదరాబాద్‌లో ఇందిరమ్మ ఇళ్ల టవర్లు, వరంగల్‌లో టవర్ ఫ్లాట్ల



నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు.బీసీ కులగణన సామాజిక న్యాయానికి చారిత్రక అడుగు దేశంలోనే తొలిసారిగా బీసీ కులగణన పూర్తి చేసి, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించేలా అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపామని కావ్య తెలిపారు. ఎస్సీ వర్గీకరణ అమలుకు కూడా అసెంబ్లీలో తీర్మానం చేశామని చెప్పారు. 12 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న కనీస వేతనాల సవరణతో 1.11 కోట్ల మంది కార్మికులకు ప్రయోజనం కలిగిందన్నారు. గిగ్ వర్కర్లకు చట్టబద్ధ గుర్తింపు కల్పిస్తూ ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేశామని తెలిపారు.విద్య, ఉద్యోగాలు, వైద్యానికి ప్రాధాన్యత తెలంగాణ విద్యా రంగం పనితీరు మెరుగుపడి పెర్ఫార్మెన్స్ గ్రేడింగ్ ఇండెక్స్‌లో 28వ స్థానం నుంచి 18వ స్థానానికి చేరిందన్నారు. ప్రతి నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల ఏర్పాటుకు చర్యలు చేపట్టామని చెప్పారు. మెగా డీఎస్సీ ద్వారా 10 వేల ఉపాధ్యాయ నియామకాలు పూర్తి చేశామని, తొలి 1000 రోజుల్లోనే 72 వేల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ ప్రక్రియను పూర్తి చేశామని తెలిపారు.యువతకు నైపుణ్య శిక్షణ అందించేందుకు యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేశామని, రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.10 లక్షలకు పెంచామని చెప్పారు. గోషామహల్‌లో రూ.2,700 కోట్లతో 2 వేల పడకల ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణం చేపట్టామని, నిమ్స్‌లో 2 వేల కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సలు విజయవంతంగా పూర్తయ్యాయని తెలిపారు.రాష్ట్ర ప్రయోజనాలే కాంగ్రెస్ లక్ష్యం.బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో తెలంగాణ ఆర్థికంగా తీవ్ర సవాళ్లను ఎదుర్కొన్నప్పటికీ.రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతోందని వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య అన్నారు. గత ప్రభుత్వాలు సాధించలేని అనేక అభివృద్ధి కార్యక్రమాలను కాంగ్రెస్ ప్రభుత్వం వేగంగా పూర్తి చేస్తోందన్నారు.బీఆర్ఎస్, బీజేపీలు ప్రభుత్వంపై అవాస్తవాలు ప్రచారం చేయడం దురదృష్టకరమన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా తెలంగాణపై వివక్ష చూపుతోందని ఆరోపించారు. రాష్ట్రానికి రావాల్సిన నిధులు, ప్రాజెక్టులు, విభజన హామీలను అమలు చేస్తే తెలంగాణ అభివృద్ధి మరింత వేగవంతమవుతుందని అన్నారు.కాంగ్రెస్‌కు పెరుగుతున్న ప్రజాదరణప్రతిపక్షాలు ఎన్ని అవాస్తవాలు ప్రచారం చేసినా కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల విశ్వాసం రోజురోజుకూ పెరుగుతోందని ఎంపీ డా. కావ్య అన్నారు. రాష్ట్రంలో మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని, దేశంలో రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావడం ఖాయమని వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య ధీమా వ్యక్తం చేశారు.

# పీడీఎస్ బియ్యం పట్టివేత

**రూ.9 లక్షల విలువైన నిల్వలు స్వాధీనం**

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

అక్రమ వ్యాపారాలకు జాతీయ రహదారులు, రైల్వే మార్గాలు అడ్డాలుగా మారుతున్నాయి. తనిఖీలు తక్కువగా ఉంటాయన్న భావనతో అక్రమార్కులు పీడీఎస్ బియ్యం వంటి సరుకులను ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నట్లు తెలుస్తోంది. తాజాగా కామారెడ్డి జిల్లాలో పేదలకు పంపిణీ చేయాల్సిన పీడీఎస్ బియ్యం అక్రమంగా తరలిస్తున్న వ్యవహారం వెలుగులోకి వచ్చింది.భిక్కనూరు మండల శివారులోని 44వ జాతీయ రహదారిపై సివిల్ సప్లై, పోలీసు అధికారులు సంయుక్తంగా వాహన తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో అనుమానాస్పదంగా వెళ్తున్న ఓ లారీని ఆపి తనిఖీ చేయగా.. అందులో అక్రమంగా తరలిస్తున్న 310 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం గుర్తించారు.పోలీసుల దర్యాప్తు..పేద ప్రజలకు ప్రభుత్వం రాయితీపై అందిస్తున్న బియ్యాన్ని కొందరు అక్రమార్కులు పక్కదారి పట్టించి బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తున్నట్లు అధికారులు అనుమానిస్తున్నారు. పట్టుబడిన బియ్యం విలువ సుమారు రూ.9 లక్షలు ఉంటుందని అధికారులు తెలిపారు.లారీతో పాటు బియ్యాన్ని స్వాధీనం చేసుకున్న అధికారులు భిక్కనూరు పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. అక్రమ రవాణా వెనుక పెద్ద నెట్‌వర్క్ ఏమైనా ఉందా? ఈ వ్యవహారంలో ఇంకా ఎవరెవరి పాత్ర ఉంది? అనే కోణాల్లో పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు.




# రూ.2.68 కోట్ల ధాన్యం తేడా.. రైస్ మిల్ యజమాని అరెస్ట్

నీలగిరి వార్త.

ప్రభుత్వ ధాన్యం నిల్వల్లో భారీ తేడాలు గుర్తించిన నేపథ్యంలో అశ్వాపురానికి చెందిన ఓ రైస్ మిల్ యజమానిని అశ్వాపురం పోలీసులు సోమవారం అరెస్ట్ చేశారు.వివరాల ప్రకారం.. అశ్వాపురంలోని ఓ రైస్ మిల్లుకు ప్రభుత్వం కేటాయించిన ధాన్యం, సీఎంఆర్ (కస్టమ్ మిల్లింగ్ రైస్)కు సంబంధించిన నిల్వల్లో తేడాలు ఉన్నట్లు గుర్తించారు. దీంతో పౌరసరఫరాల శాఖ జిల్లా ఉన్నతాధికారులు ఇటీవల రైస్ మిల్లులో తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో ధాన్యం నిల్వలకు సంబంధించి భారీగా తేడాలు ఉన్నట్లు అధికారులు గుర్తించినట్లు సమాచారం.ఈ విషయమై అధికారులు ఆదివారం అశ్వాపురం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు పోలీసులు విచారణ చేపట్టి రైస్ మిల్ యజమానిని అరెస్ట్ చేసి కోర్టుకు తరలించినట్లు అశ్వాపురం సీఐ సిరివేరు ఎల్లయ్య తెలిపారు.కాగా, రైస్ మిల్ స్టాక్‌లో దాదాపు రూ.2.68 కోట్ల విలువైన ధాన్యం తక్కువగా ఉన్నట్లు సమాచారం. ఈ వ్యవహారంపై పౌరసరఫరాల శాఖ అధికారులు మరింత విచారణ కొనసాగిస్తున్నట్లు తెలుస్తోంది.



# నవంబర్ 27న మైసా విడుదల
## రిలీజ్ డేట్ ప్రకటించిన మేకర్స్



కథానాయిక రష్మిక ప్రధాన పాత్రలో నటిస్తున్న యాక్షన్ థ్రిల్లర్ 'మైసా' రవీంద్ర పుల్లె తెరకెక్కిస్తున్నారు. తాజాగా చిత్రబృందం ఈ సినిమా విడుదల తేదీని ఖరారు చేసింది. ఈ చిత్రాన్ని నవంబరు 27న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో భారీ స్థాయిలో విడుదల చేయనున్నట్లు అధికారికంగా ప్రకటించింది. ఈ రిలీజ్ డేట్ ప్రకటన సందర్భంగా మేకర్స్ పంచుకున్న క్యాప్షన్ ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. సహజంగానే ఆమె దృఢమైనది.. ఎంచుకున్న మార్గంలో భయం లేనిది.. చెక్కుచెదరని ఆత్మవిశ్వాసం ఆమె సొంతం. మునుపెన్నడూ చూడని విధంగా 'మైసా' ప్రపంచంలో రష్మికను చూసేందుకు సిద్ధంగా ఉండండి అంటూ చిత్ర బృందం సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేసింది. మునుపెన్నడూ లేని విధంగా రష్మిక ఈ సినిమాలో పూర్తిస్థాయి యాక్షన్ పాత్రలో కనిపించనున్నట్లు తెలుస్తోంది. విజయ్ దేవరకొండ కథానాయకుడిగా రాహుల్ సాంకృత్యాన్ దర్శకత్వంలో రూపొందుతున్న పాన్ ఇండియా చిత్రం 'రణబాలి. రష్మిక కథానాయిక. పెళ్లి తర్వాత వీళ్లిద్దరూ కలిసి నటిస్తున్న చిత్రమిది. దసరా కానుకగా అక్టోబరు 16న ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు ఇటీవలే చిత్ర బృందం స్పష్టం చేసింది.

# కరీనా కపూర్ క్రైమ్ థ్రిల్లర్ 'దయారా'

బాలీవుడ్ స్టార్ హీరోయిన్ కరీనా కపూర్ ఖాన్ మరియు టాలెంటెడ్ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా క్రైమ్ థ్రిల్లర్ 'దయారా'. ప్రముఖ దర్శకురాలు మేఘనా గుల్జార్ తెరకెక్కిస్తున్న ఈ సినిమాకు సంబంధించిన ట్రైలర్‌ను చిత్రబృందం తాజాగా విడుదల చేసింది. ఈ చిత్రంలో కరీనా కపూర్ ఖాన్ డీసీపీ అజూని కోహ్లీగా, పృథ్వీరాజ్ సుకుమారన్ డీసీపీ రామన్ కుమార్‌గా ప్రత్యర్థి పోలీసు అధికారులుగా కనిపించనున్నారు. చట్టం వర్సెస్ న్యాయం, నకిలీ ఎన్‌కౌంటర్ల నేపథ్యంలో ఈ కథ సాగుతుంది. ఎన్‌కౌంటర్ స్పెషలిస్ట్ అయిన రామన్ కుమార్‌పై మరో పోలీసు అధికారి అజూని కోహ్లీ దర్యాప్తు చేసే తీవ్రమైన సన్నివేశాలతో ట్రైలర్ ఎంతో ఆసక్తికరంగా సాగింది. జంగ్లీ పిక్చర్స్ మరియు పెన్ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ సినిమాను మేఘనా గుల్జార్ యదార్థ ఘటనల ఆధారిత సీరియస్ డ్రామాగా మలిచారు. సస్పెన్స్ మరియు హై-వోల్టేజ్ డ్రామాతో కూడిన ఈ క్రైమ్ థ్రిల్లర్ ప్రపంచవ్యాప్తంగా సెప్టెంబర్ 18న విడుదల కానుండగా, ప్రస్తుతం ఈ ట్రైలర్ సినీ వర్గాల్లో భారీ అంచనాలను పెంచేసింది.

# షాలిని పాండే పేరుతో ఫేక్ ఏఐ వీడియో వైరల్.. తీవ్రంగా స్పందించిన 'అర్జున్ రెడ్డి' హీరోయిన్



సోషల్ మీడియా విస్తృతి పెరుగుతున్న కొద్దీ సెలబ్రిటీలకు సంబంధించిన డీప్‌ఫేక్, ఏఐ జనరేటెడ్ కంటెంట్ కూడా ఆందోళన కలిగించే స్థాయిలో పెరుగుతోంది. ఇప్పటికే పలువురు సినీ తారలు తమ పేరుతో వైరల్ అయిన మార్ఫింగ్ వీడియోలు, ఫేక్ ఫొటోలపై స్పందించిన విషయం తెలిసిందే. తాజాగా 'అర్జున్ రెడ్డి' ఫేమ్ శాలినీ పాండే కూడా డీప్‌ఫేక్ బారిన పడినట్లు వెల్లడించింది. శాలినీ పాండే పేరుతో సోషల్ మీడియాలో ఓ వీడియో వైరల్‌గా మారడంతో ఆమె దీనిపై స్పందించింది. తన పేరుతో చక్కర్లు కొడుతున్న ఆ వీడియో పూర్తిగా నకిలీదని, ఏఐ టెక్నాలజీని ఉపయోగించి రూపొందించారని ఆమె స్పష్టం చేసింది. అందులో కనిపిస్తున్నది తాను కాదని తేల్చి చెప్పింది. టెక్నాలజీని ఉపయోగించి మహిళలను కించపరిచేలా ఇలాంటి ఫేక్ వీడియోలను రూపొందించడం అత్యంత దారుణమని శాలినీ పాండే ఆవేదన వ్యక్తం చేసింది. తన పేరుతో వైరల్ అవుతున్న వీడియోను తాను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపింది. అలాంటి వీడియోలు కనిపించినప్పుడు వాటిని ఇతరులకు పంపించకుండా, డౌన్‌లోడ్ చేయకుండా బాధ్యతగా వ్యవహరించాలని ఆమె కోరింది. వీలైనంత త్వరగా ఆ కంటెంట్‌ను సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లో రిపోర్ట్ చేయాలని సూచించింది. ఫేక్ కంటెంట్‌ను షేర్ చేయడం వల్ల అది మరింత మందికి చేరే అవకాశం ఉంటుందని, అందువల్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఆమె విజ్ఞప్తి చేసింది. సెలబ్రిటీల ముఖాలను ఉపయోగించి అసలు వ్యక్తులకు సంబంధం లేని వీడియోలు, ఫొటోలను రూపొందించడం ఇటీవలి కాలంలో పెద్ద సమస్యగా మారింది. గతంలో రష్మిక మందన్న, మృణాల్ ఠాకూర్, శ్రుతిహాసన్, టబు, ఐశ్వర్య రాయ్ బచ్చన్ తదితర హీరోయిన్ల పేర్లతోనూ డీప్‌ఫేక్ కంటెంట్ సోషల్ మీడియాలో వైరల్ అయింది. తాజాగా శాలినీ పాండే ఘటన కూడా అదే కోవలోకి చేరింది. దీంతో సెలబ్రిటీల డిజిటల్ భద్రతపై మరోసారి చర్చ మొదలైంది. ఏఐ టెక్నాలజీని సృజనాత్మకంగా ఉపయోగించడంతో పాటు దుర్వినియోగం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. కాగా, షాలినీ పాండే 2017లో విజయ్ దేవరకొండ సరసన నటించిన 'అర్జున్ రెడ్డి' సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది. ఈ చిత్రంలో ఆమె నటన, సహజమైన ఎక్స్‌ప్రెషన్స్ ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఆ తర్వాత 'మహానటి', '118', 'జయేష్‌భాయ్ జోర్దార్', 'మహారాజ్' వంటి చిత్రాల్లో నటించి తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది.

# మనోజ్ బాజ్‌పేయ్ 'లాస్ట్ మ్యాన్ ఇన్ టవర్' ట్రైలర్ విడుదల!

బాలీవుడ్ విలక్షణ నటుడు మనోజ్ బాజ్‌పేయ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా సంచలన చిత్రం 'లాస్ట్ మ్యాన్ ఇన్ టవర్'. బోమన్ ఇరానీ, దివ్య దత్తా కీలక పాత్రలు పోషిస్తుండగా.. ఈ సినిమాకు బెన్ రెక్హి దర్శకత్వం వహిస్తున్నారు. టాలీవుడ్ ప్రముఖ నటుడు రానా దగ్గుబాటికి చెందిన 'స్పిరిట్ మీడియా' సంస్థ ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తోంది. బుకర్ ప్రైజ్ విజేత అరవింద్ అడిగ రచించిన అత్యంత ప్రసిద్ధ బెస్ట్ సెల్లర్ నవల ఆధారంగా ఈ సినిమా తెరకెక్కింది. తాజాగా ఈ సినిమా ట్రైలర్‌ను చిత్రబృందం విడుదల చేసింది. ముంబై నగరంలోని విశ్రామ్ సొసైటీలో నివసించే యోగేష్ మిశ్రా (మాస్టర్ జీ) అనే రిటైర్డ్ స్కూల్ టీచర్ చుట్టూ ఈ కథ పూర్తిగా తిరుగుతుంది. నగరంలో పెరుగుతున్న రియల్ ఎస్టేట్ మాఫియా ఒత్తిళ్లు, సొంత అపార్ట్‌మెంట్‌ను కాపాడుకునేందుకు యోగేష్ మిశ్రా చేసే నిశ్శబ్ద పోరాటం ఈ చిత్రంలో ప్రధానాంశం. సొంత సమాజం నుంచే తీవ్ర వ్యతిరేకత ఎదురైనా, తన పట్టు విడవకుండా మాస్టర్ జీ ఎలా నిలబడ్డాడనే అంశం ప్రేక్షకులను ఉత్కంఠకు గురిచేస్తుంది. బలమైన కంటెంట్, అద్భుతమైన నటనకు ప్రాధాన్యత ఉన్న ఈ సినిమాను సెప్టెంబర్ 11వ తేదీన థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల చేయనున్నట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు.

# నటుడు సూరికి తీవ్ర అవమానం.. చొక్కా విప్పేసి మరో వ్యక్తికి ఇచ్చేశారంటూ భావోద్వేగం!

తమిళ సినీ పరిశ్రమలో ఉండే చీకటి కోణాలు ఎప్పుడూ చర్చనీయాంశమవుతూనే ఉంటాయి అన్న సంగతి తెలిసిందే. తాజాగా ప్రముఖ నటుడు, కమెడియన్ నుంచి హీరోగా మారిన సూరి తాను ఎదుర్కొన్న ఒక చేదు అనుభవాన్ని గుర్తుచేసుకున్నాడు. ఒక పెద్ద హీరో చిత్రంలో అతడు నటిస్తున్న సమయంలో జరిగిన ఈ ఘటన ప్రస్తుతం సినీ వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీసింది. ఓ ప్రతిష్టాత్మక చిత్రంలో నటించేందుకు తనను షూటింగ్‌కు పిలిచారని సూరి తెలిపారు. ఆ సినిమాలో ఒక స్టార్ కమెడియన్‌తో కలిసి నటించే సన్నివేశాన్ని తెరకెక్కించారని చెప్పారు. అయితే, ఆ సీన్ షూటింగ్ పూర్తయిన తర్వాత సంబంధిత పెద్ద హీరో, దర్శకుడు కలిసి మానిటర్‌లో అవుట్‌పుట్ పరిశీలించి.. ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా తాను ధరించిన చొక్కా విప్పేయమని అడిగారని, రికమండేషన్‌పై వచ్చిన మరో వ్యక్తికి ఆ చొక్కాను బలవంతంగా తొడిగారని సూరి వెల్లడించారు. తాను వేసుకున్నది సొంత బట్టలు అయినప్పటికీ, దాన్ని లెక్కచేయకుండా లాక్కొని కాస్ట్యూమ్ వెహికల్‌పైకి విసిరేశారని వాపోయారు. ఒంటిపై కేవలం ఒక టవల్ మాత్రమే చుట్టుకుని, తీవ్రమైన అవమాన భారంతో తన చొక్కా కోసం తాను పడిన వేదన వర్ణనాతీతమని తెలిపారు. తన సినీ ప్రయాణంలో తన ఆత్మగౌరవాన్ని దెబ్బతీసిన ఈ ఘటనను జీవితంలో ఎప్పటికీ మర్చిపోలేనని ఆయన కన్నీటిపర్యంతమయ్యారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది.

# గెట్ రెడీ ఫర్ సీక్వెల్.. తరుణ్ భాస్కర్ ENE Repeat టీం క్రేజీ వీడియో

తరుణ్ భాస్కర్ డైరెక్ట్ చేసిన యూత్‌ఫుల్ కామెడీ ఎంటర్‌టైనర్ ఈ నగరానికి ఏమైంది. బ్లాక్ బస్టర్ హిట్‌గా నిలిచిన ఈ చిత్రానికి సీక్వెల్ రాబోతుందని తెలిసిందే. ENE Repeat టైటిల్‌తో రాబోతున్న సీక్వెల్‌లో వీఎఫ్ఎక్స్ పార్ట్‌తో చాలా సర్‌ప్రైజ్‌లు ఉండబోతున్నాయట. కాగా ఎప్పుడెప్పుడు కొత్త వార్త వస్తుందా..? అని ఎదురుచూస్తున్న మూవీ లవర్స్‌కు మేకర్స్ అదిరిపోయే అప్‌డేట్ అందించారు. సీక్వెల్ షూటింగ్ పూర్తయింది. ఈ విషయాన్ని తెలియజేస్తూ తరుణ్ భాస్కర్ టీం ఓ వీడియోను షేర్ చేసింది. విడుదలకు ఇంకా రెండు నెలల సమయం ఉంది. ఈ మూవీ ఇప్పటికే పోస్ట్ ప్రొడక్షన్ దశలోకి వెళ్లిపోయింది. ప్రమోషనల్ కంటెంట్‌ను ప్లాన్ చేసుకునేందుకు సరిపోయేంతగా 2 నెలల సమయం ఉంది. ఫస్ట్ పార్ట్‌లో నటించిన విశ్వక్ సేన్, అభినవ్ గోమటం, వెంకటేశ్ కాకుమాను మరోసారి తమ రోల్స్‌లో కనిపించనుండగా.. శ్రీనాథ్ మాగంటి స్థానంలో సుశాంత్‌ను రీప్లేస్ చేశారు. శృజన్ యెరబోలు నిర్మించిన ఈ చిత్రానికి వివేక్ సాగర్ మ్యూజిక్ కంపోజర్‌గా పని చేస్తున్నాడు. ENE Repeat నవంబర్ 19న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది.

# మారెమ్మ ట్రైలర్ విడుదల




మాస్ మహారాజ రవితేజ సోదరుడి తనయుడు మాధవ్ భూపతిరాజు ప్రధాన పాత్రలో తెరకెక్కిన విలేజ్ యాక్షన్ డ్రామా 'మారెమ్మ' ట్రైలర్ తాజాగా విడుదలైంది. ఈ ఏడాది ఫిబ్రవరిలో వచ్చిన టీజర్‌తో సినిమాపై ఆసక్తిని పెంచిన చిత్రబృందం.. ఇప్పుడు ట్రైలర్ ద్వారా కథకు సంబంధించిన మరిన్ని ఆసక్తికర అంశాలను ప్రేక్షకులకు పరిచయం చేసింది. గ్రామీణ నేపథ్యం, దైవ విశ్వాసాలు, మూఢనమ్మకాలు, యాక్షన్ అంశాలను మేళవిస్తూ ఈ సినిమాను తెరకెక్కించినట్లు ట్రైలర్ చూస్తే అర్థమవుతోంది. కథ విషయానికి వస్తే.. ఓ సంక్షోభంలో చిక్కుకున్న గ్రామస్తులు తమ గ్రామ దేవత మరెమ్మ తల్లిపై నమ్మకం పెట్టుకుంటారు. అయితే అమ్మవారికి సంబంధించిన పవిత్రమైన ఎద్దు అనూహ్యంగా కనిపించకుండా పోవడంతో గ్రామంలో ఒక్కసారిగా భయాందోళనలు మొదలవుతాయి. ఆ ఎద్దు అదృశ్యం కావడం వెనుక ఏదో పెద్ద కారణం ఉందని గ్రామస్తులు భావిస్తారు. ఈ పరిణామాల నేపథ్యంలో యువ కథానాయకుడిపై ఆ ఎద్దును వెతికి తీసుకురావాల్సిన బాధ్యత పడుతుంది. ఎద్దు కోసం అతడు చేసే అన్వేషణ క్రమంలో ఎన్నో ఊహించని పరిణామాలు ఎదురవుతాయి. గ్రామంలో పాతుకుపోయిన నమ్మకాలు, స్థానిక రాజకీయాలు, ఆధిపత్య పోరాటాలు అతడి ప్రయాణాన్నిచకుండా పోయింది? దాని వెనుక ఎవరి హస్తం ఉంది? హీరో ఎదుర్కొనే సమస్యలకు, గ్రామ దేవత నమ్మకాలకు ఉన్న సంబంధం ఏమిటి? అనే ప్రశ్నలను అలాగే ఉంచుతూ ట్రైలర్‌ను ఆసక్తికరంగా కట్ చేశారు. ముఖ్యంగా గ్రామీణ వాతావరణాన్ని ప్రతిబింబించే విజువల్స్, యాక్షన్ సన్నివేశాలు సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా కనిపిస్తున్నాయి. ఉత్కంఠభరితమైన సన్నివేశాలకు బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ మరింత బలాన్ని చేకూర్చింది. సాధారణ విలేజ్ డ్రామాకు భిన్నంగా దైవ విశ్వాసం, గ్రామీణ ఆచారాలు, మిస్టరీ, యాక్షన్ అంశాలను కలిపి కథను నడిపించినట్లు తెలుస్తోంది. ఈ చిత్రంలో దీపా బాలు కథానాయికగా నటించగా.. వికాస్ వశిష్ట, వినోద్ కుమార్, వీఎస్ రూపలక్ష్మి, దయానంద్ రెడ్డి తదితరులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. మయూర్ రెడ్డి బండారు నిర్మిస్తున్న ఈ చిత్రానికి మంచాల నాగరాజు దర్శకత్వం వహిస్తున్నారు. ట్రైలర్‌తో సినిమాపై మరింత ఆసక్తిని పెంచిన 'మారెమ్మ' సెప్టెంబర్ 10న థియేటర్లలోకి రానుంది. గ్రామీణ నేపథ్యంలోని మిస్టరీ, యాక్షన్ కథలను ఇష్టపడే ప్రేక్షకులకు ఈ సినిమా ఎలాంటి అనుభూతిని అందిస్తుందో చూడాలి.

# టాక్సిక్‌కు హాఫ్ స్టార్ రేటింగ్

లెటర్ బాక్స్‌లో మహేశ్ బాబు తనయుడు గౌతమ్

టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు కుమారుడు గౌతమ్ ప్రముఖ సోషల్ మీడియా రేటింగ్ యాప్

లెటర్‌బాక్స్ ద్వారా ఇచ్చిన సినిమా రేటింగ్‌లు ప్రస్తుతం సోషల్ మీడియాలో పెద్ద చర్చకు దారితీశాయి. యశ్ హీరోగా నటించిన 'టాక్సిక్' సినిమాకు గౌతమ్ కేవలం హాఫ్ స్టార్ (0.5) ఇవ్వడం, అలాగే తన తండ్రి మహేష్ బాబు సినిమాలకే కాకుండా ఇతర స్టార్ హీరోల చిత్రాలకు ఇచ్చిన రేటింగ్‌లు నెట్టింట హాట్ టాపిక్‌గా మారాయి. గౌతమ్ లెటర్‌బాక్స్ ప్రొఫైల్ ప్రకారం.. అతను ఇప్పటివరకు వివిధ భాషలు మరియు జోనర్లకు చెందిన 400లకు పైగా సినిమాలను వీక్షించినట్లు తెలుస్తోంది. అయితే ఇతరులతో సంబంధం లేకుండా, సినిమాల కంటెంట్‌ను బట్టి స్వతంత్రంగా రేటింగ్‌లు ఇవ్వడం ఈ డిబేట్‌కు ప్రధాన కారణమైంది. తన తండ్రి మహేష్ బాబు నటించిన కల్ట్ క్లాసిక్స్ 'పోకిరి' మరియు '1: నేనొక్కడినే' సినిమాలకు గౌతమ్ 5 నక్షత్రాల రేటింగ్ ఇవ్వగా, 'బ్రహ్మోత్సవం' చిత్రానికి కేవలం 1 స్టార్ మాత్రమే ఇచ్చాడు. అలాగే 'నిజం', 'వంశీ' చిత్రాలకు 2 చొప్పున రేటింగ్ ఇచ్చాడు. కేవలం టాలీవుడ్ మాత్రమే కాకుండా పాన్-ఇండియా మరియు హాలీవుడ్ సినిమాలపై కూడా గౌతమ్ తన అభిప్రాయాలను పంచుకున్నాడు. 'బాహుబలి 2' చిత్రానికి 5 స్టార్లు ఇవ్వగా, 'పెళ్లిచూపులు', 'సీతారామం' సినిమాలకు 4.5 రేటింగ్ ఇచ్చాడు. మరోవైపు, యశ్ 'టాక్సిక్' చిత్రంతో పాటు విజయ్ దేవరకొండ 'లైగర్' మూవీకి కూడా అర నక్షత్రం రేటింగ్ ఇవ్వడం విశేషం. ప్రభాస్ నటించిన 'కల్కి 2898 ఏడీ' చిత్రానికి 2.5 రేటింగ్ ఇచ్చాడు. ఇక సినిమా కుటుంబానికి చెందిన వ్యక్తి అయినప్పటికీ, బంధుప్రీతికి తావు ఇవ్వకుండా సినిమాలోని కంటెంట్ ఆధారంగా నిజాయితీగా రేటింగ్‌లు ఇస్తున్నాడని కొందరు నెటిజన్లు గౌతమ్‌ను ప్రశంసిస్తుంటే, మరికొందరు సెలబ్రిటీ కుటుంబాల నుంచి ఇలాంటి బహిరంగ రేటింగ్‌లు రావడం పట్ల భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. సెలబ్రిటీల పిల్లలు అయినంత మాత్రాన వారి వ్యక్తిగత అభిప్రాయాలు, సినిమా రుచి ఇతరులలాగే ఉండటంలో తప్పులేదని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు.




# మూడు సినిమాలతో మమిత బైజు హ్యాట్రిక్



'ప్రేమలు'తో ఒక్కసారిగా యూత్ క్రష్‌గా మారిన మమితా బైజు .. ఇప్పుడు ఇండస్ట్రీలో క్రేజీ హీరోయిన్‌గా మారింది. తన క్యూట్‌నెస్‌తో కట్టిపడేసే ఈ మలయాళ ముద్దుగుమ్మ.. తాజాగా భారతీయ సినీ చరిత్రలోనే ఎవరూ సాధించని ఒక అరుదైన మైలురాయి చేరుకుంది. కేవలం 29 రోజుల వ్యవధిలో ఈ అమ్మడు నటించిన మూడు సినిమాలు వరుసగా రూ.200 కోట్లకుపైగా వసూలు చేసి.. హ్యాట్రిక్ కొట్టిన తొలి భారతీయ నటిగా చరిత్ర సృష్టించింది. ఎన్నో వాయిఉండడంతో బాక్సాఫీస్ వద్ద ప్రపంచవ్యాప్తంగా రూ.300 కోట్లకు పైగా గ్రాస్ వసూలు చేసింది. ఇందులో మమిత.. విజ్జి పాత్రలో ఆకట్టుకుంది. సూర్య కథానాయకుడిగా విశ్వనాథ్ అండ్ సన్స్..: భారీ చిత్రం విడుదలైన కొద్దిరోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ.240 కోట్ల గ్రాస్‌తో ఘన విజయం సాధించింది. ఆగస్టు 14న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ సినిమాలో మమిత నటన ప్రధాన ఆకర్షణగా నిలిచింది. అల్లరి చేసే పిల్లగా ఆకట్టుకున్న ఆమె.. అమ్మగానూ హృదయానికి హత్తుకునే నటనతో మెప్పించింది. బె÷-లతెహోమ్ కుటుంబ యూనిట్..: నివిన్ పౌలీతో కలిసి మమిత నటించిన ఈ మలయాళ చిత్రం ఆగస్టు 21న విడుదలై సంచలనం విజయం అందుకుంది. ఇప్పటికే రూ.200 కోట్ల మార్క్ దాటి రూ.250 కోట్ల దిశగా దూసుకుపోతోంది. దీన్నే తెలుగులో సెప్టెంబరు 4న విడుదల చేయనున్నారు.